భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు వేయాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : రైతులు తమ పంట భూములలో భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు వాడాలని మండల వ్యవసాయ అధికారి ఏ తిరుమలరావు అన్నారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో ఆత్మ (వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ) ప్రకాశం జిల్లా వారి సౌజన్యంతో ముండ్లమూరు వ్యవసాయ శాఖ వారి సహకారంతో భూసార పరీక్ష ఫలితాలు ఆధారంగా ఎరువులు అందించే విధానంపై ప్రదర్శన క్షేత్రం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు జె ఆంజనేయులు, కే వీరాంజనేయులు, రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర ప్రకాశం జిల్లా

ఫీల్డ్ అసిస్టెంట్‌లకు సెవెన్ రిజిస్టర్‌లపై అవగాహన

విశాలాంధ్ర-పొన్నలూరు : స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం ఎంపీడీవో డాక్టర్ పి సుజాత అధ్యక్షతన ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో అమలు జరుగుతున్న పనులు మీద సమీక్ష సమావేశం నిర్వహించి. గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులను సామాజిక పనికి వారు వచ్చే విషయాలను గ్రామాల్లో గుర్తిస్తున్న పనులు వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ నుంచి ఎంపీడీవో తెలుసుకున్నారు. ఈనెల 15 లోపు గోకులం షెడ్లు పూర్తి చేయాలని వారికి సూచించారు. సోమవారం నుంచి ప్రతి గ్రామంలో పళ్ళు మొదలుపెట్టాలని తెలిపారు. గ్రామస్థాయిలో నిర్వహించవలసిన సెవెన్ రిజిస్టర్లు జాబ్ కార్డ్స్ అప్డేట్స్ మీద ఫీల్డ్ అసిస్టెంట్లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ సుధాకర్, బి రాజేష్, టీ ఏ లు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

అంబేద్కర్‌కు ఏఐటీయూసీ నాయకుల నివాళి

విశాలాంధ్ర-కనిగిరి : భారత రాజ్యాంగ నిర్మాత డా. బి.ఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా కనిగిరి సీపీఐ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి సయ్యద్ యాసిన్, కొత్తకోట వెంకటేశ్వర్లు, ఈ సందర్భంగా అధ్యక్షులు యాసీన్ మాట్లాడుతూ కార్మికుల కోసం 49 చట్టాలు రాజ్యాంగంలో పొందుపరిచిన ఘనత అంబేద్కర్‌కు దక్కిందని తెలిపారు. ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రపంచంలో అన్ని దేశాలలో ఉన్న రాజ్యాంగాల కన్న భారత రాజ్యాంగం విశాలమైన రాజ్యాంగమని దేశంలో అన్ని వర్గాలకు సంబంధించిన చట్టాలను తీసుకొని వచ్చిన ఘనత బాబాసాహెబ్ అంబేద్కర్‌కు దక్కిందన్నారు. కార్యక్రమంలో దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పందిటి మోహన్ అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు, జి. బాలిరెడ్డి, ఏఐటీయూసీ నాయకులు షేక్ ఖాసింపీరా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు షేక్ నాసర్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు ఆలూరి కోటయ్య, కార్యదర్శి చియాద్రి అశోక్ సభ్యులు హరిబాబు, రవి, పవన్, మధుబాబు, శేషయ్య, ఖాదర్‌వలి నివాళులర్పించారు.

అంబేద్కర్ ఆలోచనలు, సిద్ధాంతాలు అత్యంత మార్గదర్శకం

– ఎస్పీ హర్షవర్ధన్ కుమార్

విశాలాంధ్ర-ఒంగోలు : భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా శనివారం జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో జిల్లా ఎస్పీ హర్షవర్ధన్, పోలీస్ అధికారులు ఆ మహనీయుని చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రపంచవ్యాప్తంగా విస్తరించిన మహానుభావులన్నారు. ఆయన సంఘసంస్కర్త, రాజ నీతిజ్ఞుడిగా అణగారిన వర్గాల అభ్యుదయానికి, కుల నిర్మూలనకు అహర్నిశలు శ్రమించారన్నారు. దళితులు, గిరిజనులు, బహుజనుల సామాజిక హక్కుల కోసం పోరాడిన మహోన్నత వ్యక్తి అయిన అంబేద్కర్ స్త్రీల హక్కుల కోసం కూడా ప్రత్యేకంగా కృషి చేశారన్నారు. అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరూ నెరవేర్చే దిశగా పయనించి, శక్తిమంతమైన దేశ నిర్మాణంలో తోడ్పడాలని ఎస్పీ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎస్పీ డీఎస్పీ చిరంజీవి, ఒంగోలు డీఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పీ రమణ కుమార్, ఎఆర్ డీఎస్పీ కె.శ్రీనివాసరావు, సీఐలు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, నాగరాజు, శ్రీనివాసరావు,శ్రీకాంత్ బాబు, సుధాకర్, పాండురంగారావు, ఎస్సైలు సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయూ మండల అధ్యక్షుడిగా గోపవరపు శ్రీనివాసరెడ్డి

విశాలాంధ్ర-వెలిగండ్ల : ఎస్టీయూ వెలిగండ్ల మండల శాఖ నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. ఎస్టీయూ వెలిగండ్ల మండల అధ్యక్షుడిగా గోప వరపు శ్రీనివాసులు రెడ్డి ప్రధాన కార్య దర్శిగా ఎరజర్ల శేషయ్య, ఆర్థిక కార్య దర్శిగా మడతల రామకృష్ణారెడ్డి, మహిళా కార్యదర్శిగా ఎన్ సుబ్బమ్మలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కౌన్సిలర్స్‌గా దొడ్డ తిరుపతిరెడ్డి, షేక్ రాజా ఎన్నికల అధికారిగా కనిగిరి ఎస్టీయూ అధ్యక్షులు తుమ్మ వెంకటేశ్వరరెడ్డి, పరిశీలకులుగా స్టేట్ కౌన్సిలర్ సానికొమ్ము శ్రీనివాసులురెడ్డి వ్యవహరించారు. నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు గోప వరపు శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని, 12వ పీఆర్సీ కమిటీని నియమించి 30% ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. జిల్లా అసోసియేట్ అధ్యక్షులు దొడ్డ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ డి ఏ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. శేషయ్య మాట్లాడుతూ ఈ హెచ్ ఎస్ క్యాష్ లెస్ వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

అంబేద్కర్ ఆశయాల కొరకు కృషి చేయాలి

విశాలాంధ్ర-వెలిగండ్ల : అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని టిడిపి మండల అధ్యక్షులు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి, మాజీ మండల అధ్యక్షులు ముత్తిరెడ్డి వెంకట్రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆసియాలకు అనుగుణంగా పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మినీగా కాశయ్య, కొండు విజయభాస్కర్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్ సలోమన్ రాజు, నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షులు అక్కి శ్రీనివాసులు రెడ్డి, బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కసునూరీ మౌలాలి మండల ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, రాజ కుమార్, వెన్నా రమణారెడ్డి,ఐటీడీపి నాయకులు దేవా, మోటుపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు ముక్కు కోటిరెడ్డి,మండల బీసీ సెల్ అధ్యక్షులు పిన్నిక బాల కోటయ్య,మండల నాయకులు బత్తుల తిరుపతి రెడ్డి, మాజీ సర్పంచ్ సోము చౌడారెడ్డి, మాజీ ఏఎంసి డైరెక్టర్ రావూరి వెంకట రెడ్డి వెలిగండ్ల పార్టీ అధ్యక్షులు కే కృష్ణారావు, యూత్ నాయకులు అనిశెట్టి సుబ్బారావు పండు, మోటుపల్లి టీడీపీ నాయకులు గుంటక పరమేశ్వర్ రెడ్డి, నాగార్జున రెడ్డి, జేపీ రాజు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పత్తి రైతులను ఆదుకోవాలి

- 10న ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రకృతి వైపరీత్యాలు తుఫాను వలన నష్టపోయిన రైతాంగాన్ని నష్టపరిహారం చెల్లించాలని వారిని ఆదుకోవాలని ఏపి రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వి.హనుమారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతు సంఘం కార్యవర్గ సమావేశం శనివారం పూల సుబ్బయ్య శాంతి భవన్‌లో దాక పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్తి కొనుగోలు వెంటనే ప్రారంభించాలని, అలాగే తేమ శాతం ఎక్కువ ఉన్నదనే నేపముతో పత్తి కొనుగోలు చేయకుండా ఆపటం కరెక్ట్ కాదని, కొనుగోలు ప్రారంభించి కింటాకు రూ 12 వేల మద్దతు ధర ఇవ్వాలని కోరుతూ ఈనెల 10 వ తేదీన గుంటూరు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సీపీఐ ఆఫీస్ వద్ద ధర్నా జరుగు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. శుక్రవారం ఏపీ రైతు సంఘం మార్కాపురం డివిజన్ ఇస్తాయి సమావేశం స్థానిక పూల సుబ్బాయా భవన్లో దేకాల పుల్లయ్య అధ్యక్షతన జరిగింది. ఏపీ రైతు సంఘం సభ్యత్వం గ్రామ కమిటీలు ఈ నెలాఖరుకల్లా పూర్తి చేయాలని, అదేవిధంగా రైతు లోకం పత్రికలు అధిక సంఖ్యలో చేర్పించి పత్రికకు సందదారులుగా చేర్పించాలని కోరారు. ఈ ప్రాంతంలో వున్న రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వము వెంటనే పరిష్కరించి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు. పత్తి రైతుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు దేవెండ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ గిట్టుబాటు ధర లేక రైతాంగము తక్కువ రేటుకే అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని,కావున ప్రభుత్వమే సిసిఐ ద్వారా కొనుగోలు చేస్తున్నప్పటికీ తేమ శాతం ఎక్కువ ఉన్నదని కొనుగోలు చేయకుండా మోకాళ్ళు అడ్డుతుందని అన్నారు. పత్తి రంగు మారినప్పటికీ తడిసిన కూడా కొనుగోలు చేసి కింటాకు రూ 12 వేల మద్దతు ధర ఇవ్వాలని కింటాకు రూ 3,000 రూపాయలు బోనస్ ఇవ్వాలని, పత్తి రవాణా ఖర్చులను ప్రభుత్వమే భరించాలని, అలా చేయని పక్షంలో ఈ ప్రాంతంలో ఉన్నే రైతులను పెద్ద ఎత్తున సమీకరించి నవంబర్ 10వ తారీకు గుంటూరులో జరిగే కార్యక్రమంలో పత్తి రైతుల సమస్యమైన ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో సీపీఐ సీనియర్ నాయకులు అందె నాసరయ్య, ఏపీ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బాణాల రామయ్య, మార్కాపురం నియోజకవర్గంరైతు సంఘం ఎస్.వెంకటేశ్వర్లు, రైతు నాయకులు జోసెఫ్‌లు పాల్గొన్నారు.

హక్కుల సాధనకు ఐక్య పోరాటాలే శరణ్యం

విశాలాంధ్ర-కనిగిరి : కార్మికుల హక్కుల సాధన కోసం ఐక్య పోరాటాలే శరణ్య మని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసీన్ అన్నారు. స్థానిక దరిశి చెంచయ్య భవన్‌లో ప్రకాశం జిల్లా మునిసిపల్ వర్కర్స్ యూనియన్ సమా వేశం ఆ సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కామ్రేడ్ నాసర్ అధ్యక్షతన జరిగినది. సమావేశంలో జిల్లా అధ్యక్షులు సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ వందేళ్ళ చరిత్ర కలిగిన ఏఐటీయూసీ కార్మికులకు అండగా పనిచేస్తుందని కార్మికులు తమ హక్కుల పరిరక్షణ కోసం సాధించుకున్న చట్టాలను, అలాగే స్వాతంత్రం వచ్చిన తరువాత రాజ్యాంగం ప్రకారం ఏర్పాటు చేసుకున్న కార్మిక చట్టాలను కాలరాస్తూ ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేస్తూ కార్మికులు ఐక్యత కు ,యూనియన్లకు విఘాతం కలిగిస్తూ కేంద్రంలో మోదీ పరిపాలన చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. మోదీ ప్రభుత్వం గత 11 సంవత్సరాల కాలం నుంచి సార్వత్రిక సమ్మెలు కార్మిక సంఘాలు చేసినప్పటికీ ఏమాత్రం లెక్క చేయక కార్మిక వర్గాల హక్కులను కాల రాస్తూ అమలులోకి తీసుకొచ్చిన నాలుగు కోడ్లను అమలుకు ఉత్తర్వులు జారీ చేయటం సిగ్గుచేట న్నారు. మున్సిపల్ కార్మికులకు 12వ పీఆర్సీ ప్రకటించి, 30 శాతం మధ్యం తర భృతి ఇవ్వాలని, మరణించిన రిటైర్మెంట్ అయిన కార్మి కుల స్థానంలో కుటుంబ సభ్యులను ఔట్సో ర్సింగ్ విధానంలో విధుల్లోకి తీసు కోవాలని డిమాండ్ చేశారు. అన్ని మునిసిపాలిటిలో కార్మికులకు కాలనీలు ఏర్పాటు చేయాలని, కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాల న్నారు. త్వరలో జరగనున్న రాష్ట్ర సభలు జరగ నున్న నేపద్యంలో అన్ని మున్సిపాలి టీల్లో జిల్లా సభలు నిర్వహించి నూతన కార్యవర్గం ఎన్ను కోవాలని సూచించారు. తొలుత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి పులమా లలువేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సమావేశంలో మండల సీపీఐ కార్య దర్శి రామారావు, రైతు సంఘం నాయ కులు గుజ్జుల బాలి రెడ్డి, డి.హెచ్.పీ. ఎస్.జిల్లా కార్యదర్శి పందిటి మోహన్, ఏఐటీయూసీ నాయ కులు ఖాసింపీరా, మునిసిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర సమితి నాయకులు నాసర్, హరిబాబు, మునిసిపల్ యూనియన్ నాయకులు అశోక్, కోటయ్య, మధు, రవి,చెన్నయ్య, పి.వెంకటయ్య, ఇర్మియా, దావీదు పాల్గొన్నారు.

డా. బిఆర్ అంబేద్కర్ వర్ధంతిలో ప్రముఖుల నివాళి

విశాలాంధ్ర-ఒంగోలు : డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధనకు, అట్టడుగు వర్గాల హక్కుల పరిరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి చెప్పారు. బాబా సాహెబ్ 69వ వర్ధంతి సందర్భంగా శనివారం ఒంగోలు నగరంలోని హెచ్.సి.ఎం. సెంటర్లో ఉన్న ఆయన విగ్రహానికి మంత్రితో పాటు కలెక్టర్, ఒంగోలు, సంతనూతలపాడు ఎమ్మెల్యేలు, నగర మేయర్ తదితరులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అంబేద్కర్ చూపిన మార్గంలోని బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. అంబేద్కర్ గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సన బాధ్యత ప్రతి ఒక్కరి పైనా ఉందన్నారు. కలెక్టర్ .పి.రాజాబాబు మాట్లాడుతూ సమసమాజ స్థాపన కోసం అవిశ్రాంతంగా కృషిచేసిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దిశగా ప్రపంచానికే ఆదర్శవంతమైన రాజ్యాంగాన్ని మన దేశానికి అంబేద్కర్ ఇచ్చారని, ఆయన స్ఫూర్తితో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని చెప్పారు. సంతనూతలపాడు ఎమ్మెల్యే . బి.ఎన్. విజయ్‌కుమార్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల అభివృద్ధి కోసం అంబేద్కర్ అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు మాట్లాడుతూ ప్రస్తుత విగ్రహం పాతదైనందున ట్రంక్ రోడ్డు విస్తరణ అనంతరం ఈ ప్రాంతంలోనూ, అంబేద్కర్ భవనం వద్ద కూడా కాంస్య విగ్రహాలను పెట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ కేవలం వెనకబడిన వర్గాలకు మాత్రమే కాకుండా దేశం మొత్తానికీ అంబేద్కర్ నాయకుడని అన్నారు. అపార ప్రతిభతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన గొప్ప మేధావి అని ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ .బి.చిన ఓబులేసు, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అర్జున్ నాయక్, ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న, ఒంగోలు మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావు, ఇతర అధికారులు, ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ ఆర్. వెంకట్రావు, దళిత సంఘాల నాయకులు నీలం నాగేంద్ర, బిల్లా చెన్నయ్య, బిల్లా వసంతరావు, చప్పిడి వెంగళరావు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ అందరికి స్ఫూర్తి ప్రదాత

రక్తదాన శిభిరంకు విశేష స్పందన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ బి ఆర్ అంబేద్కర్ అందరికి స్ఫూర్తిప్రదాత అని స్థానిక శాసనసభ్యులు బి ఎన్ విజయకుమార్ పేర్కొన్నారు. శనివారం మండలపరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ తేళ్ళ రవికుమార్ ఆద్వర్యంలో అంబేద్కర్ 69 వ వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా నిర్వహించిన మెగా రక్తదాన శిభిరంకు విశేష స్పందన వచ్చింది. ఈ సందర్భంగా ఎం ఎల్ ఏ మాట్లాడుతూ అంబేద్కర్ అంటరాని తనం, వివక్షతను ఎదుర్కొని అనేక డిగ్రీ పట్టాలు సాధించారన్నారు తదుపరి భారతరాజ్యాంగ నిర్మాతగా ఎదిగారన్నారు పేదబడుగు బలహీన వర్గాలకు రిజర్వేషన్ ఉండాలని పోరాడారన్నారు. అదేవిదంగా బిసిలకు కూడ రిజర్వేషన్ ఉండాలని పోరాడిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు ఆయన పుణ్యఫలమే మేమంతా ఈ స్థాయిలో ఉన్నామన్నారు. అటువంటి మహోన్నత వ్యక్తి నివాళులర్పించడమే కాకుండ బృహత్తరమైన రక్తదానం కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎంపిపి నలమలపు అంజమ్మ మాట్లాడుతూ మండలపరిషత్ కార్యాలయంలో నాలుగు సంవత్సరాల కాలంలో ఇటువంటి కార్యక్రమం ఎంపిడిఓ నిర్వహించడం ఇదే మొదటిసారి కావడం సంతోషంగా ఉందన్నారు ఉత్సాహంగా రక్తం ఇవ్వడం గొప్పవిషయమన్నారు.ఎంపిడిఓ రవికుమార్ మాట్లాడూతా అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించండమే కాకుండా పేదలకు ఉపయోగ పడే విదంగా ఏదో ఒక కార్యక్రమం చేయాలని సంకల్పంతో వివిధశాఖల అధికారులను సమన్వయం చేసి రక్తదాన శిభిరం నిర్వహించారు. అనంతరం రెడ్ క్రాస్ సొసైటి ఆద్వర్యంలో రక్తదాతల నుండి రక్తం సేకరించారు సుమారు 100మంది రక్తదానంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డిఎంహెచ్ ఓ టి వెంకటేశ్వర్లు, తహశీల్దార్ కె ప్రవీణ్ కుమార్ , డాక్టరు ఒనారియల్, ఏపిఓ రవిబాబు, వైసిపి రాష్ట్ర నాయకులు నలమలపు కృష్ణారెడ్డి, సర్పంచ్ లు వివిద శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దాం

విశాలాంధ్ర - సింగరాయకొండ : రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి, బలహీన వర్గాల ఆశాజ్యోతి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69 వ వర్ధంతి సందర్భంగా ఆయన ఆశయాలను కొనసాగించాలని మాజీ మంత్రివర్యులు, వైసిపి కేంద్ర పిఏసి సభ్యులు, కొండేపి నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ ఆదిమూలపు సురేష్ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం సింగరా య కొండ మండల పరిధిలోని పోలీస్ స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మేధావి, విద్యావేత్త, భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి అలుపెరగని కృషిచేసిన మహానుభావుడు, సామాజిక రాజకీయ దార్శనికుడు, అన్ని వర్గాల ప్రజల ఐక్యత కోసం మరియు అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన పోరాట యోధుడు, అంటరానితనాన్ని నిర్మూలించాలని తన జీవితాన్నే త్యాగం చేసిన త్యాగమూర్తి భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌కి మనమంతా రుణపడి ఉన్నామని, బోధించు సమీకరించు, పోరాడు అనే నినాదంతో ప్రజలను చైతన్యం చేసిన మహనీయుడు ఆశయాలను కొన సాగించాలని ఆయన తెలి పారు. కార్యక్రమంలో రాష్ట్ర వైద్యా విభాగ నాయకులు డాక్టర్ అశోక్ కుమార్, వైసీపీ మండల పార్టీ అధ్యక్షులు మసనం వెంకట్రావు, మాజీ ఏఎంసి చైర్మన్, చిరు మామిళ్ల సురేష్, ముస్లిం మైనార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

తప్పు చిన్నదైనా.. తప్పే..

- ప్రభుత్వంపై నిందలు మోపద్దంటూ జగన్‌కు మంత్రి స్వామి హితవు

విశాలాంధ్ర- ఒంగోలు: తాను ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో తిరుమలలో తప్పు జరిగిందని మాజీ ముఖ్యమంత్రి జగన్ ఒప్పుకున్నాడని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం ఆయన ఒంగోలులో మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి స్థాయిలో చిన్న తప్పు జరిగిన తప్పే అన్నారు. తన తండ్రి హయాంలో జరిగిన అవినీతి కేసులలో కోర్టులు ఇప్పటివరకు తనని ఏమి చేయలేకపోయాయనే భావంతో జగన్ ప్రతి దానిని చులకన భావనతో చూస్తున్నారన్నారు. పైగా తమపైనే పింకు డైమండ్, పచ్చల హారం కుంభకోణాలంటూ లేని ఆరోపణలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర రాజధాని అమరావతి కోసం భూములు ఇచ్చిన రైతాంగం ఎంతో ఆనందంగా ఉందన్నారు. అమరావతి వేగంగా నిర్మాణం అవుతుంద న్నారు. అమరావతి ఎక్కడ నిర్మిస్తే చంద్రబాబుకు పేరు వస్తుందని నెపంతో మూడు రాజధానులు అంటూ జగన్ తన ప్రభుత్వ కాలంలో డ్రామాలు ఆడారన్నారు. అమరావతి ఎంత వేగంగా నిర్మితమవుతుందో తమతో వస్తే జగన్ కు చూపుతామన్నాడు. నిందలు వేయొద్దంటూ హితవు పలికారు.

ఎస్టీయూ కార్యవర్గం ఎన్నిక ఏకగ్రీవం

ఎస్టీయూ రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘంఎన్నిక, అధ్యక్షులుగా సి జయమ్మ

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలం రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం కార్యవర్గ ఎన్నిక సమావేశం శనివారం పిరికిటివానిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎం పూర్ణయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశంకు ఎస్టీయూ ఎర్రగొండపాలెం మండల జిల్లా కౌన్సిలర్ ఆర్ మాలకొండ నాయక్, ఎన్నికల పరిశీలకుడుగా వ్యవహరించారు. సమావేశంలో ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న పలు సమస్యలు చర్చించారు. సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి, జూన్ 2025 ట్రాన్స్ఫర్ కాబడిన ఉపాధ్యాయుల స్థానంలో అకాడమిక్ ఇన్‌స్ట్రక్టర్‌లను నియమించి వెంటనే రిలీఫ్ చేయాలని, పీఆర్సీ వెంటనే అమలుపరచాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ సమావేశంలో ఎం.పూర్ణయ్య, డి.రామదాస్, ఎం. లక్ష్మీనారాయణ, డి. వెంకటేశ్వర్లు నాయక్, ఆర్. మాలకొండ నాయక్, కె. శ్యాముల్, ఆర్. దేశా నాయక్, పాల్గొని పలు సమస్యలు ప్రస్తావించారు. అనంతరం ఎస్టీయూ ఏపీ, మండల శాఖ కార్యవర్గానికి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు జయమ్మ మాట్లాడుతూ ఉపాధ్యాయ సమస్యల కోసం పోరాడతారని ఆమె తెలిపారు.

నూతన కమిటీ సభ్యుల వివరాలు :- అసోసియేషన్ అధ్యక్షులు ఎం కోటేశ్వర రావు, గౌరవ అధ్యక్షులు వి ఎలమందయ్యా, అధ్యక్షులు సి జయమ్మ, ప్రధాన కార్యదర్శి ఎం. తార్య నాయక్, జిల్లా కౌన్సిలర్, ఎం పూర్ణయ్య, ఎం లక్ష్మీనారాయణ, డి వెంకటేశ్వర నాయక్, ఉపాధ్యక్షులు బి సుష్మ, ఎం సునీత, ఎస్ వెంకటప్రసాద్, జి మోహన్రావు, ఆర్థిక కార్యదర్శి, ఎస్ హనుమంతరావు, కార్యదర్శులు, ఆర్ హనుమానాయక్, యు సురేష్ కుమార్, బి రవీందర్ నాయక్, ఆర్థిక కమిటీ సభ్యులు, కే మారుతీరావు, వి స్వరూప, ఏ వివేక సాయినాథ్, మహిళా కన్వీనర్, ఏ నాగ లక్ష్మమ్మ, సీపీఎస్ కన్వీనర్, ఆర్ రాముల నాయక్, పుల్లలచెరువు క్లస్టర్ కాంప్లెక్స్ ప్రతినిధి, ఎం లక్ష్మీబాయి, పిరికిట్టివాని పల్లె క్లస్టర్ కాంప్లెక్స్ ప్రతినిధి, బి వల్లారమ్మ, మర్రియముల క్లస్టర్ కాంప్లెక్స్ ప్రతినిధి, తే శ్రీనివాస్ నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర-ఒంగోలు : ఒంగోలు నగరంలోని టిడిపి పార్టీ కార్యాలయం నందు 84 మంది లబ్ధిదారులకు రూ.85 లక్షల 64 వేల రూపాయల సీఎం సహాయ నిధి చెక్కులను ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల పంపిణీ చేశారు.

అంబేద్కర్‌కు ఎమ్మెల్యే ఉగ్ర నివాళులు

విశాలాంధ్ర-కనిగిరి : భారత రాజ్యాంగ రూపకర్త, భారతరత్న, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా శనివారం ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి స్థానిక పట్టణంలోగల ఒంగోలు బస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ మేధావులలో ఒకరైన అంబేద్కర్ భారతదేశానికి అన్ని వర్గాలకు సంబంధించిన రాజ్యాంగాన్ని అందించారని తెలిపారు. ఎమ్మెల్యే తో పాటు కనిగిరి ఎంపీపీ దంతులూరి ప్రకాశం, పట్టణ అధ్యక్షుడు షేక్ ఫిరోజ్, పట్టణ యూత్ అధ్యక్షులు అచ్చాల రవి రాష్ట్ర తెలుగు దేశం పార్టీ రైతు ఉపాధ్యక్షులు రాచమల్ల శ్రీనివాసులు రెడ్డి, తెలుగుదేశం నాయకులుతమ్మినేని వెంకట్ రెడ్డి, షేక్ షరీఫ్, దొడ్డ వెంకట సుబ్బారెడ్డి, రోషన్ సంధాని, షేక్ అహమ్మద్, షేక్ జంషీర్, పెన్నా వెంకటేశ్వర్లు, పాతూరు నాగ, షేక్ నజీముద్దీన్ వివి మనోహర్ రావు మహిళా కార్యకర్తలు, కూటమి నాయకులు తదితరులు నివాళులర్పించారు.

భూసార ఫలితాల కార్డులపై అవగాహన సదస్సు

విశాలాలాంధ్ర-దర్శి: దర్శి మండలం బొట్లపాలెం గ్రామం లో భూసార పరీక్ష ఫలితాల కార్డుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా శిక్షణా సమన్వయకర్త యమ్. రజనీ కుమారి నేల ఆరోగ్యం, సేంద్రియ వ్యవసాయం వంటి అంశాల గురించి వివరించారు. డి. ఆర్. సి. వ్యవసాధికారి వి. వి. శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం గురించి వివరించారు. కార్యక్రమం లో వి. ఎ. ఎ. శేఖర్ , రైతులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర epaper.visalaandhra.com ఆదివారం 07, డిసెంబర్ 2025

పర్యాటక వృద్ధి, గృహ వసతులపై పార్లమెంట్‌లో ఎంపీ మాగుంట ప్రశ్న

విశాలాంధ్ర-ఒంగోలు : దేశం మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటక అభివృద్ధికి గ్రామాలలో ఇళ్ళలో పర్యాటకులకు వసతి పెంపుదలకు ప్రభుత్వ పథకాలు, నమోదయిన ఇళ్ళు, ఇళ్ళ యజమానులకు శిక్షణ, ఆర్థిక సహాయాలు, వసతులపై మోడల్ విధానం, కేటాయించిన వాడిన నిధులు గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు పార్లమెంటు సభ్యులు, మాగుంట శ్రీనివాసులు రెడ్డి అడిగిన ప్రశ్నకు కేంద్ర పర్యాటక శాఖ మంత్రి, గజేంద్ర సింగ్ షెకావత్ సమాదానమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటకం పెంపుదలకు ప్రధాన్ మంత్రి జన్ జాతీయ ఉన్నత్ గ్రామ అభియాన్ పథకాన్ని అమలుచేయుచు న్నదని, ప్రతి రాష్ట్రానికి రూ. 5 కోట్లు వరకు నిధులు ఇవ్వబడునని, ఈ పథకం క్రింద ఆరు గ్రామాల పరిధిలో ఒక గ్రామంలో 5 నుంచి 10 ఇండ్లకు అనుమతించబడునని తెలిపారు. కేంద్ర పర్యాటక శాఖ వారు ఇంక్రిడిబిల్ ఇండియా హోంస్టే యస్టాబ్లిష్మెంట్ పథకం క్రింద గ్రామాలలో నమోదుబడిన ఇళ్ళను గోల్డ్ మరియు సిల్వర్ వర్గాలుగా నమోదు చేస్తుందని మరియు వసతులు తదితర ఏర్పాట్లపై అన్ని మార్గదర్శకాలను ఇళ్ళ యజమానులకు తెలియజేస్తుందని తెలిపారు. దేశం మొత్తంలో గ్రామీణ ప్రాంతాలలో పర్యాటకుల కొరకు 4,880 ఇళు ్ళ నమోదుకాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 26 నమోదయ్యాయని మరియు దేశం మొత్తంలో రూ.897 లక్షలు మంజూరు కాగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి రూ.23 లక్షలు మంజూరు కాబడినదని కేంద్రమంత్రి తెలియజేశారు.

వాటర్ సర్వీస్ పాయింట్ సెంటర్ ప్రారంభం

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : మండల కేంద్రానికి చెందిన బట్టు లక్ష్మీ నారాయణ వాటర్ సర్వీస్ పాయింటు సెంటర్‌ని శనివారం సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి ప్రారంభించారు. ఈ సందర్భంగా సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ అధ్యక్షుడు షేక్ షేక్షావలి మాట్లాడుతూ వాటర్ సర్వీస్ పాయింట్ అభివృద్ధి చెందాలని ఆయన కోరారు. అవకాశాన్ని మండల ప్రజలు ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సేఫ్టీ డ్రైవర్ అసోసియేషన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా డా.బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి

విశాలాంధ్ర-దొనకొండ: రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్. అంబేద్కర్ 69వ వర్ధంతి మండలంలో శనివారం ఘనంగా జరుపుకున్నారు. స్థానిక నాలుగు రోడ్ల కూడలిలోని అంబేద్కర్ విగ్రహానికి మండల కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, సీపీయం మండల కార్యదర్శి చిరుపల్లి అంజయ్య పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. స్థానిక గౌతమీ డిగ్రీ కళాశాలలో ప్రిన్సి పల్ నాని, పోలేపల్లి ఎస్సీ ఆదర్శ పాఠశాలలో హెచ్ఎం ఆదిమూలపు ప్రభుదాసు బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో గుంటు పోలయ్య, పులిమి శివ, కిన్నెర ప్రసాద్, షేక్.రసూల్‌బాషా, గుమ్మా ఆదినారాయణ, రామగిరి హుస్సేన్, ముప్పా రమణయ్య, కుందుర్తి చిన్న నరసింహులు, బచ్చలకూరి చిన్న కాశయ్య తదితరులున్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

విశాలాంధ్ర- దర్శి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 68వ వర్ధంతి సభ పురస్కరించుకొని దర్శిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల లో దర్శి నియోజకవర్గ కన్వీనర్ గుంటూరు నాగమణి అధ్యక్షతన ఘనంగా నివాళులర్పించడం జరిగినది ఈ కార్యక్రమంలో నవంబర్ 26వ తేదీన భారత రాజ్యాంగ ఆమోద దినోత్సవ సందర్భంగా 34 మంది పిల్లలకు క్విజ్ కాంపిటీషన్ నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు. ఈరోజు ఆ 34 మంది పిల్లలకు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 34 మంది పిల్లలకి సర్టిఫికెట్స్ ప్రిన్సిపల్ మీరా సాహెబ్ చేతుల మీదుగా వారికి సర్టిఫికెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయులు 34 మంది విజేతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో దర్శి ఏరియా కోఆర్డినేటర్ నాగమణి మాట్లాడుతూ అంబే ద్కర్ జీవిత చరిత్ర అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగాన్ని అందరూ తెలుసుకోవాలని ఆయన చరిత్ర చదవాలని బాలలకు భారత రాజ్యాంగం అనే ప్రవేశిక ప్రిన్సిపల్ మీరా సాహెబ్ కి అందించి ప్రతిరోజు పిల్లలకు ఒక సబ్జెక్టుగా రాజ్యాంగం పట్ల అవగాహన కలిగించాలని ఆమె కోరడం జరిగినది ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ట్రస్టు సేవలు అభినందనీయం

విశాలాంధ్ర-ఒంగోలు : భగీరథ కెమికల్స్ వారు సిఎస్ఆర్ కింద సర్వేరెడ్డి పాలెం గ్రామంలో 32 లక్షలతో సురక్షిత తాగునీటి సదుపాయం, వాకింగ్ ట్రాక్, మెడికల్ క్యాంప్ ఆపరేషన్స్, డిజిటల్ బోర్డ్స్ ఏర్పాటు చేయడంతో పాటు ఈ గ్రామాన్ని దత్తతు తీసుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ పి. రాజాబాబు అన్నారు. ఒంగోలు మండలం, సర్వేరెడ్డిపాలెం గ్రామంలో పీ4 భాగంగా భగీరథ ఇండస్ట్రీస్ వారి సహకారంతో ఎస్కె ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 18 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన ఉచిత మంచినీటి ఆర్ఓ ప్లాంట్ ను శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు. ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్దన్ రావు, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత, పిడిసిసి బ్యాంక్ చైర్మన్ డా. కామేపల్లి సీతా రామయ్య, ఒంగోలు మార్కెట్ యార్డు చైర్మన్ వెంకట రావు, భగీరథ ఇండస్ట్రీస్ ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాజాబాబు మాట్లాడుతూ, భగీరథ కెమికల్స్ వారు సిఎస్ఆర్ కింద సర్వేరెడ్డిపాలెం గ్రామంలో 32 లక్షలతో సురక్షిత తాగునీటి సదుపాయం, వాకింగ్ ట్రాక్ , మెడికల్ క్యాంప్ ఆపరేషన్స్, డిజిటల్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం తో పాటు ఈ గ్రామాన్ని దత్తతు తీసుకోవడం అభినందనీయమన్నారు. సమాజం మనకు చాల చేసింది, ఆ సమాజానికి తిరిగి మనం చేయాలి అనే నినాదంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు సరికొత్త పి4 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకున్న వ్యక్తులు పే బ్యాక్ సొసైటీ నినాదంతో ఆ గ్రామానికి అక్కడ ఉన్న ప్రజలకు మంచి చేయాలన్న ఉద్దేశ్యంతో భాగీరథ కెమికల్స్ వారు ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా భాగీరథ కెమికల్స్ ప్రతినిధులు వెంకటరామయ్యకు జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. భగీరథ కెమికల్స్ వారు ఎర్రజెర్ల, సర్వేరేడ్డిపాలెం, చెరుకుమూడి పాలెం, వెంగ ముక్కల పాలెం గ్రామాలను దత్తతు తీసుకుని గ్రామ ప్రజలకు అవసరమైన కార్యక్రమాలను సి.ఎస్.ఆర్ కార్యక్రమం కింద చేపట్టడం జరుగుచున్నదన్నారు. ప్రజలందరూ సురక్షితమైన తాగునీరు తాగాలన్నదే రాష్ట్ర ప్రభుత్వ ముఖ్య ఉద్దేశ్యమన్నారు. పూర్వకాలంలో ప్రజలు బావుల్లో, చెరువుల్లోని నీటిని తాగునీటి అవసరాలకు వినియోగించే వారమని, నేటి ప్రస్తుత పరిస్థితుల్లో తాగునీటి వినియోగించడంలో జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటికే ఎర్రజెర్ల, వెంగముక్కలపాలెంలో భగీరథ కెమికల్స్ వారు ఆర్ ఓ ప్లాంట్స్ ను ఏర్పాటు చేయడం జరిగిందని, మదర్ దెరిసా కాలనీ లో కుడా ఏర్పాటు చేయమని కోరడం జరిగిందని, భగీరథ కెమికల్స్ వారు ఒప్పుకోవడం జరిగిదన్నారు. భగీరథ కెమికల్స్ వారు ప్రజల కోసం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. అనంతరం పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో 50 శాతం రాయితీ పై గ్రామ ప్రజలకు పశువుల దాణా ను పంపిణీ చేసి, మొక్కలు నాటారు. అనంతరం దా బి ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు రెవెన్యూ డివిజనల్ అధికారి లక్ష్మీ ప్రసన్న, సిపిఓ సుధాకర్ రెడ్డి, గ్రామా ప్రజలు పాల్గొన్నారు.

దర్శిని 'మార్కాపురం'లో కలపాలంటూ 12 నుంచి దీక్షలు

విశాలాంధ్ర-మార్కాపురం : నూతనంగా ఏర్పాటుకానున్న మార్కాపురం జిల్లాలో దర్శి నియోజక వర్గాన్ని ఉంచాలని కోరుతూ పలు రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావుల ఫోరం ఆందోళన కార్యక్రమానికి సమాయత్తం అవుతుంది. అందులో భాగంగా ఈ నెల 12వ తేదీ నుంచి మార్కాపురంలో నిరాహారదీక్షలను చేపట్టేందుకు మేధావుల ఫోరం ప్రణాళిక రూపొందిస్తుంది. దీక్షలకు సంబంధించి అనుమతి కావాలని కోరుతూ మేధావుల ఫోరం నాయకులు ఓరుగంటి మల్లిక్, డాక్టర్ అన్నపురెడ్డి వీరారెడ్డిల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక సీఐ కార్యాలయంలో సీఐ సుబ్బారావును కలిసి వినతిపత్రం అందజేశారు. గత ఆరు దశాబ్దాలుగా ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో వెనుకబడిన పశ్చిమ ప్రాంతాన్ని మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయాలని అనేక సంవత్సరాలుగా పార్టీలకు, వర్గాలకు రహితంగా ఈ ప్రాంత ప్రజానీకం ఉద్యమించిన విషయం తెలిసిందే. ఎన్నికల ముందు నాటి ప్రతిపక్షనేత ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తాము అధికారంలోకి వస్తే మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేయడంతో పాటు వెలుగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి ఈ ప్రాంతానికి కృష్ణా జలాలను అందించి కరువును శాశ్వతంగా తొలగిస్తామని వాగ్దానం చేయడం జరిగింది. అందులో భాగంగా ఇటీవల మార్కాపురం జిల్లాకు ముఖ్యమంత్రి ఆమోదం తెలపడం జరిగింది. ఈ జిల్లా ప్రక్రియను ఈ ప్రాంత ప్రజానీకం ఆస్వాదిస్తూనే మరోవైపు నూతన జిల్లాలో భాగస్వామ్యం అవుతుందనుకున్న దర్శి నియోజకవర్గాన్ని ఒంగోలు జిల్లాలో కలపడంతో ఈ ప్రాంత ప్రజానీకం తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో 30 కిలోమీటర్ల దూరంలో దొనకొండ, 60 కిలోమీటర్ల దూరంలో దర్శి పట్టణాలు ఉన్న విషయం తెలిసిందే. పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలను ఏర్పాటు చేస్తున్నామని చెబుతున్న పాలక వర్గం దర్శి నియోజకవర్గాన్ని మార్కాపురం జిల్లాలో కలపకపోవడం ఆ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దొనకొండ, కురిచేడు మండలాల ప్రజానీకం ఆర్డీఓ ఆఫీసుకు అద్దంకి, డీఎస్పి ఆఫీసుకు దర్శి, కలెక్టర్ కార్యాలయానికి వెళ్లాలంటే ఒంగోలు గతంలో మాదిరిగానే 150 కిలోమీర్ల దూరం మేరకు ప్రయాణించాల్సి వస్తుంది. దీంతో ఆ ప్రాంత ప్రజానీకం పరిపాలన సౌలభ్యం కోసం నూతనంగా ఏర్పడనున్న మార్కాపురం జిల్లాలోనే దొనకొండ, కురిచేడు మండలాలతో పాటు దర్శి నియోజకవర్గంలోని మిగితా మండలాలను కూడా కలపాలని కోరుతున్నారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రాంతం అనాధిగా దశాబ్ద కాలం నుండి అన్ని రంగాల్లో వెనుకబడి ఉంది. ఇలాంటి పరిస్థితుల్లో దొనకొండ మండలం పారిశ్రామికంగా అడుగులు వేస్తుందని భవిష్యత్తులో పశ్చిమ ప్రాంతానికి తలమానికంగా ఉంటుందని భావిస్తున్న తరుణంలో ఆ ప్రాంతం కూడా ప్రస్తుతం దూరం కావడంతో ఈ ప్రాంత ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నూతన జిల్లాగా ఏర్పడనున్న మార్కాపురం జిల్లాలో కనిగిరి, గిద్దలూరు, వైపాలెం, మార్కాపురం నియోజకవర్గాలతో పాటు దర్శి నియోజకవర్గం కూడా కలిపితే అన్ని రకాలుగా బాగుంటుందని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. దర్శి నియోజకవర్గాన్ని నూతన మార్కాపురం జిల్లాలో కలపాలని కోరుతూ ఈ నెల 12వ తేది నుంచి జరుగు దీక్షలను విజయవంతం చేయాలని మేధావుల ఫోరం పశ్చిమ ప్రాంత ప్రజలకు పిలుపునిచ్చింది.

సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

విశాలాంధ్ర-చీమకుర్తి: సైబర్ నేరాల పై ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని చీమకుర్తి సీ.ఐ. దుర్గా ప్రసాద్ తెలియ జేశారు. చీమకుర్తి పోలీస్ స్టేషన్లో శనివారం ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో సి.ఐ.దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రం లోనూ, జిల్లాలోనూ, అలాగే మన గ్రామీణ ప్రాంతా ల్లోనూ సైబర్ నేరాలు పెరిగిపోయా యని, మీ ఫోన్ కొచ్చిన మెసేజ్‌లు గానీ, ఓ.టీ.పీ.లు గాని తెలియని వ్యక్తులకు ఎవరుతోను పంచుకోకూడదని, అలాగే మీ ఫోను మాట్లాడి ఇస్తాను అని ఎవరైనా అడిగినట్లయితే తెలియని వ్యక్తులకి ఎవరికీ ఫోన్ ఇవ్వకూడదని ఇచ్చిన వారు కాల్ డైవర్ట్ పెట్టుకొని మీ అకౌంట్లోని మనీని ట్రాన్స్ఫర్ చేసుకునే అవకాశం ఉం దని, మేము సిబిఐ ఆఫీసర్లమని, పోలీస్ స్టేషన్ నుంచి ఫోన్ చేస్తున్నామని మీ అకౌంట్ నెంబర్ చెప్పాలని తదితర విషయాలు అడి గినచో మేము బ్యాంకు వెళ్లి చూసుకుంటామని చెప్పా లని, లేకపోయినచో 112 కాల్ చేసి ఫోన్ నెంబర్‌ను తెలియ చెప్పాలని, ముఖ్యంగా వృద్ధులు, చదువు రాని వారిని ఇలాంటి సైబర్ నేరగాళ్లు మోసం చేసే అవకాశం ఉంది కాబట్టి అందరూ వారికి తెలియజెప్పాలని, చీమకుర్తి సి.ఐ దుర్గాప్రసాద్ కోరారు.

టార్పాలిన్ పట్టాలు పంపిణీ

విశాలాంధ్ర-పెద్ద దోర్నాల : నల్లమల్ల చెంచు గిరిజన గుడాలైన కొర్రపోలు, పెద్ద మంతనాల, మల్లికార్జున పురం, తణుకు మడుగు, చిలక చర్ల నందిగూడెంలకు చెందిన చెంచు గిరిజనులకు రూరల్ డెవలప్మెంట్ సర్వీస్ సొసైటీ వారి ఆధ్వర్యంలో శనివారం గిరిజనుల కుటుంబాలకు టార్పాలిన్ పట్టలను దోర్నాల టిడిపి మండలాధ్యక్షుడు షేక్ మాబు ఆధ్వర్యంలో, చేతుల మీదుగా శనివారం పట్టలను పంపిణీ చేశారు. లైట్ ఫర్ బ్లడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్వర్ణలత, నబి తెలుగుదేశం పార్టీ నాయకులు కొప్పుల వెంకట సుబ్బారెడ్డి, మౌలాలి, గిరిజన నాయకుడు మంతన్న, మచ్చ కొండయ్య, అంకన్న తదితరులు పాల్గొన్నారు.

సీఎం, డిప్యూటీ సీఎం, ఎమ్మెల్యే కందుల ఫ్లెక్సీకి పాలాభిషేకం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మార్కాపురం జిల్లాకు ప్రకటించినందుకు కృతజ్ఞతగా మండలంలోని వద్దిమడుగు గ్రామంలో టిడిపి నాయకులు శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,మార్కాపురం ఎమ్మెల్యే కందులు నారాయణరెడ్డి ఫ్లెక్సీకి శనివారం పాలాభిషేకం చేశారు. పశ్చిమ ప్రాంత అభివృద్ధికి మార్కాపురాన్నిజిల్లా ఏర్పాటు చేయడం అభినందనీయమని అందుకు కృషి చేసిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు ఏం బాబురావు వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, తెలుగు యువత నాయకుడు ముప్పా కాటంరాజు, మాజీసర్పంచుల సంఘం అధ్యక్షుడు టిడిపి నాయకుడు ఏదు బాటి వెంకటలక్ష్మి నారాయణ చౌదరి, కాశీ రావు శంకర్ త్రిపురాంతకుడు సుబ్బారావు గురవయ్య టిడిపి నాయకులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభం

విశాలాంధ్ర-చీమకుర్తి: చీమకుర్తి పట్టణంలో బిఎస్ఎన్ఎల్ ఆఫీస్ వెనుక ఒక కోటి 75 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్. విజయ్ కుమార్ శనివారం ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం చీమకుర్తిలోని 40.43 లక్షలతో నిర్మించిన సిసి రోడ్లను ప్రారంభించి మరియు 61. 20 లక్షలతో సిసి రోడ్లలో శంకుస్థాపన చేసిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు విజయకుమార్. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మన్నం రాజేశ్వరి ప్రసాద్, కమిషనర్ వై.రామకృష్ణయ్య ఎమ్మార్వో ఆర్.బ్రహ్మయ్య,టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పూరి చలమయ్య,పిఎసి చైర్మన్ పూనాటి వెంకట్రావు, క్లస్టర్ ఇంచార్జ్ కాట్రగడ్డ, రమణయ్య, యడ్లపల్లి రామబ్రహ్మం,కందిమళ్ళ గంగారావు,రాయపాటి రాంబాబు జనసేన అధ్యక్షులు తాతినేని రాము,బిజెపి అధ్యక్షులు శంకర్,కౌన్సిలర్ గొల్లపూడి రమాదేవి కోటేశ్వర రావు, గోరంట్ల అంజనేయ రామకృష్ణ, నియోజకవర్గ మహిళా అధ్యక్షులు గంగుల శివ పార్వతి,టౌన్ పార్టీ మహిళా అధ్యక్షులు తోపురి సుజాత, సూరంపల్లి హనుమంతరావు, కట్టా రమణయ్య, పాపిరెడ్డి, జన సేన రామకృష్ణ,ఎస్డి రఫీ, జానీ,ఈర్ల నారాయణ, రామినేని యోగయ్య నర్రా నాగరాజు, గొల్లపూడి శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు అనిల్,రఫీ,జాకీర్,కొండలు, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

జవాబుదారి పాలన అందించడమే ధ్యేయం

విశాలాంధ్ర - తాళ్లూరు : ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ఈ ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం నిర్వహించామన్నారు. మండల కేంద్రమైన తాళ్లూరులో శనివారం ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ,టిడిపి యువ నాయకులు డాక్టర్ కడియాల లలిత్ సాగర్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ మాట్లాడుతూ ప్రజల సమస్యలు పరిష్కారమే ప్రధాన ధ్యేయంగా ఈ ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమం చేపట్టడం జరుగుతుందన్నారు. అన్ని శాఖల అధికారులు ఈ ప్రజాదర్బార్‌లో పాల్గొని ప్రజల నుండి మండలం లోని అన్ని శాఖలకు కలిపి దాదాపు 225 వినతులను స్వీకరించటం జరిగిందని వివరించారు. ప్రజా దర్బార్ లో ప్రజలనుండి పలు సమస్యలపై వినతులకు సంబంధించి తక్షణం పరిష్కారమయ్యే సమస్యలను పరిష్కరించారన్నారు. ముఖ్యంగా రెవిన్యూ, పెన్షన్లు, ఇళ్ల, స్థలాలు, విద్యుత్ సమస్యలు తదితర భూ వివాదాలపై వినతి పత్రాలు స్వీకరించారన్నారు. ముఖ్యంగా సాగునీటి సమస్యపై రైతుల నుండి కొన్ని వినతులు తీసుకొని వాటిపై కూడా సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కరించడం జరుగుతుందని ఆమె వివరించారు. ప్రజలు అవసరాలు తీర్చే ప్రభుత్వంగా ప్రజలతో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటూ ప్రజల అభివృద్ధి ధ్యేయంగా ముందుకు వెళుతున్న మన కూటమి ప్రభుత్వాన్ని అందరూ ఆదరించాలని, అభిమానించాలని, దీవించాలని డాక్టర్ లక్ష్మీ కోరారు. ఈ కార్యక్రమం లో మండల తహసీల్దార్ బి. వి రమణారావు, ఎంపీడీఓ పి.అజిత మరియు విద్యుత్, ఆర్డబ్ల్యూఎస్, హౌసింగ్ మండలం లోని అన్ని శాఖల అధికారులు, మండల టిడిపి అధ్యక్షులు మేడగం వెంకటేశ్వరరెడ్డి, వైస్ ఎంపీపీ యిడమకంటి వెంకటేశ్వర రెడ్డి, రాష్ట్ర నాటక రంగ కళాపరిషత్ డైరెక్టర్ బి.ఓబుల్ రెడ్డి, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శి మానం రమేష్, రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి గొల్లపూడి వేణుబాబు, యిడమకంటి శ్రీనివాసరెడ్డి, నీటి డిస్ట్రిబ్యూషన్ కమిటీ చైర్మన్ టి శివ నాగిరెడ్డి ,సొసైటీ అధ్యక్షులు సమరా, సుబ్బయ్య, కైపు రామకోటిరెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ వెంకట్రావు,నాగార్జునరెడ్డి,యూనిట్ అండ్ బూత్ ఇంచార్జ్‌లు, ప్రజలు పాల్గొన్నారు.

ఘనంగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కంభంపాటి జోసెఫ్ మాదిగ

విశాలాంధ్ర-కురిచేడు : స్థానిక మండల కేంద్రం ఎస్సీ కాలనీలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి వేడుకలు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు కంభంపాటి జోసెఫ్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కంభంపాటి జోసెఫ్ మాదిగ మాట్లాడుతూ నిద్రపోతున్న దళిత వర్గాన్ని బాబా సాహెబ్ బిక్షతో కొన్ని లక్షల మంది కోటీశ్వరులు అయ్యారని, ఆయన చూపుడు వేలుతో దుర్భర అంధకారంలో కొట్టుకుంటున్న దళిత వర్గాన్ని వెలుగులోకి తీసుకొచ్చిన మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అనంతరం టౌన్ పార్టీ అధ్యక్షుడు కంభంపాటి ప్రశాంత్ మాదిగ మాట్లాడుతూ భారతదేశ ప్రజాస్వామ్యంలో ప్రధానమంత్రి ముఖ్యమంత్రి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని జపం చేస్తుంటే అంబేద్కర్ శ్రమతో విద్యావంతులు ఉద్యోగస్తులుగా రాజకీయంగా అభివృద్ధి చెందిన వారు ఏమాత్రం ఆయన పేరు స్మరించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ బరిగల రుతు బాబు , వీహెచ్పీఎస్ అధ్యక్షుడు కంభంపాటి అనిల్ , ఎం. వై .ఎస్ నాయకులు కంభంపాటి నాగార్జున ,బరిగల వెంకటయ్య విద్యార్థి సంఘ నాయకులు కంభంపాటి లక్ష్మణ్, కేసనపల్లి వంశీ కంభంపాటి విద్యాసాగర్, అంబేద్కర్ అభిమాన సంఘం నాయకులు మర్రి కొండలు,చందవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

చాకిరాల సొసైటీ అధ్యక్షుడుగా అర్జునరావు నియామకం

విశాలాంధ్ర-కనిగిరి : కనిగిరి మండలంలోని చాకిరాల సహకార సొసైటీ అధ్యక్షులుగా నియమితులైన ఉట్టి అర్జునరావుకు, ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి శనివారం నియామక పత్రం అందజేశారు. కనిగిరి కేటీఆర్ టెక్నో స్కూల్ ప్రాంగణంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో శనివారం శ్రీ లక్ష్మీ నరసింహస్వామికి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పూజలు నిర్వహించారు. అనంతరం సొసైటీ అధ్యక్షునికి నియామక పత్రాలు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి ని దేవస్థానం అధ్యక్షులు కుందురు తిరుపతి రెడ్డి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు కొండా కృష్ణారెడ్డి, సీపీఎం నాయకులు పిల్లి తిప్పారెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, మాకినేని సాయిరాం, శ్రీనివాసులు, వెంకటప్పారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్‌కు కలర్ ప్రింటర్ బహుకరణ

విశాలాంధ్ర-సీఎస్ పురం : మండలంలోని దర్శిగుంటపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శనివారం దొంగరి సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సుబ్బారావు కలర్ ప్రింటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు షేక్ రసూల్ ప్రింటర్ ను అందజేశారు.హెచ్ఎం రసూల్ మాట్లాడుతూ పాఠశాల అభివ ృద్ధికి దాతల సహకారం విద్యాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తుందని తెలిపారు దాతలు ముందుకు వచ్చి సహకరించాలని కోరారు. విద్యార్థుల చదువులో నూతన సాంకేతిక వనరులు అవసరమని, సుబ్బారావు చేసిన సేవ ఆదర్శనీయమని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది దాత సుబ్బారావును అభినందించి క ృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు దండే శ్రీనివాసులు, జి వెంకటేశ్వర్లు, ఆర్ సుబ్బయ్య, నాగవర్ధన్, భవాని, శ్రీనివాసులు రెడ్డి, శ్రీహరి, ఆలూరి మల్లికార్జున, బాల కొండయ్య, గంజరపల్లి రోశయ్య తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీ డిపార్ట్‌మెంట్ చైర్మన్‌గా షేక్ మహబూబ్ వలీ నియామకం

షర్మిల చేతుల మీదుగా నియామకపత్రం అందుకున్న షేక్ మహబూబ్

విశాలాంధ్ర-మార్కాపురం : ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ నూతన చైర్మన్‌గా మార్కాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని తర్లుపాడు మండలం తుమ్మలచెరువు గ్రామానికి చెందిన ఎక్స్ సర్వీస్ మెన్, జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్‌మెంట్ పూర్వ ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన షేక్ మహబూబ్ వలి జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ చైర్మన్‌గా నియమిస్తూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి నియామక పత్రాన్ని విజయ వాడలోని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆంధ్ర రత్న భవన్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా షేక్ మహబూబ్ మాట్లాడుతూ తనమీద నమ్మకంతో ఈ పదవి బాధ్యతలు అప్పజెప్పినందుకు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రెడ్డికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదాకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని మహబూబ్ వలి తెలిపారు.

విద్యతో పాటు నైతిక విలువలు ఎంతో అవసరం

విశాలాంధ్ర-కొమరోలు : సమాజంలో విద్యతో పాటు నైతిక విలువలు ఎంతో అవసరమని బొనేనివెంకటేశ్వర్లు యాదవ్ పేర్కొన్నారు. మండలంలోని తాటిచెర్ల మోటు గ్రామం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ లో కొమరోలు మండల టిడిపి అధ్యక్షులు బొనేని. వెంకటేశ్వర్లు యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బొనేని మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాలతో విద్యార్థులలో నైపుణ్యం పెంచడానికి , సృజనాత్మకత పెంచడానికి, విద్యార్థుల భవిష్యత్తుకు బంగారు బాట వేయడానికి ఈ మెగా పేరెంట్స్ మరియు టీచర్స్ మీటింగ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యార్థులకు డొక్కా సీతమ్మ గారి పథకం ద్వారా మధ్యాహ్న భోజనం పథకం ఏర్పాటు చేసిందని, సర్వేపల్లి రాధాకృష్ణ పథకం ద్వారా విద్యార్థులకు స్టడీ కిట్లు పంపిణీ చేసిందని, చదువుకున్న ప్రతి విద్యార్థికి తల్లికి వందనం పథకం కింద 15 వేల రూపాయలు జమ చేశారని, పరీక్షల్లో ఉత్తమమైన ఫలితాలు కనబరిచిన వారిని గుర్తించి వారిని సత్కరించారని తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థుల ఆటపాటలు అందరిని అలరించాయి. కార్యక్రమం అనంతరం బొనేని. వెంకటేశ్వర్లు యాదవ్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. స్కూల్ కమిటీ చైర్మన్ పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-టంగుటూరు : టంగుటూరు టోల్ ప్లాజా వద్ద ఆటో డ్రైవర్లకు, ఆటోలో ఎక్కువగా ప్రయాణిస్తున్న ప్రయాణికులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించి, ఆటో డ్రైవర్లకు పరిమితికి మించి ఎక్కువ మందిని ఎక్కించుకున్నందుకు వారి పై ఎంవీఐ యాక్ట్ క్రింద కేసులు నమోదు చేయటం జరుగుతుందనిఇ ఎస్ఐ నాగమల్లేశ్వరరావు తెలిపారు. వారికి సైబర్ క్రైమ్ పై, రోడ్డు ప్రమాదాలపై, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్‌లపై అవగాహన కల్పించారు.

అంబేద్కర్‌కు ఘన నివాళి

విశాలాంధ్ర-టంగుటూరు : మండల కేంద్రమైన టంగుటూరులోని బస్టాండ్ సెంటర్లో రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా దళిత ఫెడరేషన్, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో శనివారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచి మద్దిరాల మమత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందు తరానికి బాసటగా నిలవాలని ఆయన ఆశయాలు నెరవేర్చాలని తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర మాల ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తుల్లిబిల్లి అశోక్ బాబు మాట్లాడుతూ ప్రపంచ మేధావిని దళితులకే కాకుండా అందరికీ అంబేద్కర్ అని ఒక వర్గానికి కాదని ఆయన రాసిన రాజ్యాంగమే నిరూపిస్తుందని ఆయన్ని స్మరించుకొని ఆయన సేవలను కొనియాడాలన్నారు.

కార్యక్రమంలో మాలల జేసీసీ అధ్యక్షులు కొప్పోలు ఏడుకొండలు, జేసీసీ నాయకులు మెడిద రవి, మెడికొండ లక్ష్మణ నారాయణ, యూత్ నాయకులు నత్తల మురళి, బొడ్డు బాబు, నత్తల క్రాంతి, రాంబాబులు అంబేద్కర్‌కి పూలమాల వేసి నివాళులర్పించారు.

రైతు సేవా కేంద్రంలో మీకోసం ను వీక్షిస్తున్న రైతులు



విశాలాంధ్ర-పామూరు రూరల్ : మండలంలోని కంబాలదిన్నె రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటుచేసిన టీవీ ద్వారా శనివారం మీకోసంలో చంద్రబాబు ప్రసంగాన్ని రైతులు ఆసక్తిగా వీక్షించారు. ఈ కార్యక్రమం టిడిపి గ్రామ పార్టీ అధ్యక్షులు మన్నం రమణయ్య, గోళ్ళ భాస్కరరావు, ఏలూరి నరసింహారావు, రైతు అధ్యక్షులు తానికొండ లక్ష్మీనారాయణ, గోళ్ల కొండయ్య, ఏలూరి మహేశ్వరరావు, సురా గోవిందమ్మ, సుంచు మాల కొండయ్య, వడ్లమూడి మోహన్ రావు, కొండ మాల కొండయ్య, అగ్రికల్చర్ రామ శారదలు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఒంగోలు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.ఎస్.నెం.70/2022

మధ్యలో
రావిపాటి హరిబాబు - వాది
మరియు
భీమనేని కోటేశ్వరరావు - ప్రతివాది

To
ప్రతివాది,
భీమనేని కోటేశ్వరరావు, తండ్రి వెంకటేశ్వర్లు, నివాసం- ఫ్లాట్ నెంబర్. 101, శ్రీ నిలయ అపార్ట్మెంట్స్, నిర్మల్ నగర్ పార్కు దగ్గర, ఒంగోలు టౌన్, ప్రకాశం జిల్లా-523002.

సమన్లు

పై నెంబర్ దావాలో మీరు వాది అయిన శ్రీ **రావిపాటి హరిబాబు** అనువారి వద్ద 2 ప్రామిసరీ నోట్లు వ్రాయించి తీసుకున్న రుణములు మీరు చెల్లించని కారణము చేత దానికి అయిన అసలు, వడ్డీ రాబట్టుకొను నిమిత్తం **రావిపాటి హరిబాబు** మీ మీద పై నంబర్ దావా దాఖలు చేయగా సదరు దావాలో మీకు అనేక పర్యాయములు కోర్టువారు సమన్లు పంపినను మీకు అనివార్య కారణముల చేత అవి చేరుటలేదు. కావున గౌరవనీయులు అయిన పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు ఈ పత్రికా ప్రకటన ద్వారా మీకు తెలియజేయుట ఏమనగా **తేదీ 21-01-2026**న సదరు కేసు వాయిదా అయి ఉన్నందున, సదరు తేదీన మీరు **ఉదయం గం.10.30**లకు మీరు స్వయంగా గాని లేదా మీ అడ్వకేట్ ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున సదరు దావాపై కోర్టు వారు విచారించి తీర్మానించగలరని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(పై కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
వాయిదా తేదీ. 21-01-2026

కాసు అంజిరెడ్డి, అడ్వకేట్, ఒంగోలు
సెల్ నెంబర్. 9440591544.
స్థలము. ఒంగోలు, తేదీ.06.12.2025

సీఎం సహాయనిధి చెక్కు అందజేత

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని ముప్పవరం గ్రామానికి చెందిన జింక అరుణకు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు అందించారు. ఆమె కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం చేయించుకోగా వైద్యఖర్చులుకు సీఎం సహాయనిధి నుండి సాయం అందించమని మంత్రి గొట్టిపాటి రవికుమార్‌ను కోరగా వారి సిఫార్సు మేరకు రూ.32,000 మంజూరు కాగా శనివారం చిలక లూరిపేటలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో అరుణ భర్త వెంకటరావుకు సీఎంఆర్ఎఫ్ చెక్కును మంత్రి రవికుమార్ అందజేశారు.కార్యక్రమంలో అద్దంకి నియోజకవర్గం టీడీపీ వాణిజ్య విభాగం అధ్యక్షులు గరిమిడి జగన్మోహనరావు ఉన్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతి అందజేత

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక బాలికోన్నత పాఠశాలలో శనివారం క్లబ్ అధ్యక్షులు తోకల కృష్ణమోహన్ అధ్యక్షతన గత సంవత్సరం పదో తరగతిలో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన సమీరా,లక్ష్మీ ప్రసన్నలకు రోటరీ పూర్వ అధ్యక్షులు కోటా శ్రీనివాసరావు,ధర్మపత్ని మండల పరిషత్ ఉపా ధ్యక్షురాలు కోటా ప్రసన్న ఒక్కొక్కరికి రూ.5,000 పారితోషకం బహుకరించి విద్యాభివృద్ధిలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.మైసూరు దత్త పీఠం వారు నిర్వహించిన భగవద్గీత ఆన్‌లైన్ పరీక్షలో విజేతగా నిలిచిన కోటా ప్రసన్నను రోటరీ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. నాగబైరు శ్రీనివాసరావు, వెంకటేశ్వర్లు, అశోక్, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా ఉండాలి

కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

విశాలాంధ్ర - బాపట్ల : ప్రభుత్వ సేవలు ప్రజలకు సులభతరంగా అందుబాటులోకి తీసుకురావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.వార్డు,గ్రామ సచివాలయాల ద్వారా అందుతున్న ప్రభుత్వ సేవలపై ఎంపీడీవోలతో కలెక్టర్ శనివారం వీక్షణ సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలన్నీ ప్రజలకు చేరువయ్యేలా కృషి చేయాలని అన్నారు.కౌశలంలో పంచాయతీ కార్యదర్శుల సేవలను కలెక్టర్ ప్రశంసించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి నుంచి మండల గ్రామ, వార్డు సచివాలయాల అధికారిగా పదోన్నతి పొందిన వారంతా ప్రజల కొరకు పని చేయాలన్నారు.ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించడమే లక్ష్యం కావాలన్నారు.ఈకేవైసీ 18,000 పెండింగ్ ఉండడంపై ఆరా తీశారు.ప్రతిరోజు 300 తగ్గకుండా ఈకేవైసీ నవీకరణ చేయాలన్నారు.ఆటో డ్రైవర్ల సేవలో ఎనిమిది మందికి నగదు పెండింగ్ ఉండడంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. తక్షణమే వారికి అందేలా చూడాలన్నారు.తల్లికి వందనం పథకం లబ్ధిదారులకు నగదు పెండింగ్‌లో ఉన్నవారికి తక్షణమే నగదు వెళ్లేలా చర్యలు తీసుకోవాలన్నారు.బాపట్లలో 77 మందికి, చీరాలలో 63 మందికి పెండింగ్‌లో ఉందన్నారు. మీ సేవ పోర్టల్‌లో నగదు చెల్లింపులు పెండింగ్‌లో ఉండడంపై ఆరా తీశారు.ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి నగదు చెల్లించాలన్నారు.పాన్ కార్డు నవీకరణ వేగంగా జరగాలన్నారు.అసంపూర్తిగా ఉన్న సచివాలయాల భవనాల నిర్మాణ పనుల వివరాలపై నివేదిక ఇవ్వాలన్నారు.పదో తరగతిలో విద్యార్థులు ఈ సంవత్సరం నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా మండల విద్యాశాఖ అధికారులు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు.చిత్త శుద్ధితో పనిచేయడం ద్వారానే మంచి ఫలితాలు వచ్చాయన్నారు.ఇదే స్ఫూర్తితో పని చేయాలని, పదో తరగతిలో ఉత్తమ ఫలితాలు రావాలని పలు సూచనలు చేశారు. బడి బయట పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించే బాధ్యత ఎంఈఓలు, ఉపాధ్యాయులపై ఉందన్నారు.అపార్ ఐడి పక్కాగా నమోదు జరగాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిధులు పరిశుభ్రతకు వినియోగించాలని అధికారులు పర్యవేక్షించాలన్నారు. ఎంఈఓలు తనిఖీలకు వెళ్ళినప్పుడు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా ఉప విద్యాశాఖ అధికారి గంగాధర్ రావు,ఏఎస్ఓ సంజయ్ కుమార్,గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా ఇన్చార్జి, డిఎల్‌డివో విజయలక్ష్మి,జిల్లా కో-ఆర్డినేటర్ యశ్వంత్, ఎంపీడీవోలు,ఎంఈవోలు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు

- వాహనాల వేగాల నియంత్రణకు కృషి
- రోడ్డు భద్రత నియమాలు తప్పనిసరి
- ఎస్పీ బి. ఉమామహేశ్వర్ వెల్లడి
- సంతమాగులూరు పోలీస్ స్టేషన్ సందర్శన
- అద్దరోడ్డు జంక్షన్ పరిశీలన

విశాలాంధ్ర - సంతమాగులూరు : పరిమితికి మించిన వేగంతో వాహనాలను నడపడం ప్రమాదకరమని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఐపీఎస్ ప్రజలను హెచ్చరించారు.శనివారం బాపట్ల జిల్లా సంతమాగులూరు పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.గుంటూరు-అనంతపురం రహదారి, నామ్ హైవేపై తరచూ రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రదేశాలను ఎస్పీ పరిశీలించారు.ప్రధానంగా పాత మాగులూరు ఎస్సీ కాలనీ వద్ద, పుట్టవారిపాలెం జంక్షన్,కొమ్మాలపాడు జంక్షన్‌ల వద్ద వాహనాల వేగ నియంత్రణ కోసం పోలీసులు ఏర్పాటు చేసిన భద్రతా చర్యలను పర్యవేక్షించారు.అలాగే భద్రతాపరమైన మెరుగైన చర్యలపై అధికారులకు దిశానిర్దేశం చేశారు.అనంతరం మీడియాతో ఎస్పీ మాట్లాడుతూ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాలను తగ్గించే దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.జిల్లాలోని జాతీయ, రాష్ట్రీయ,ఆర్అండ్‌బి రహదారులపై గత మూడు సంవత్సరాలుగా ఎక్కువ ప్రమాదాలు సంభవిస్తున్నాయి.ఆ ప్రాంతాలను బ్లాక్ స్పాట్స్‌గా గుర్తిస్తున్నట్లు చెప్పారు.ప్రమాదాలకు గల కారణాలు,జరుగుతున్న తీరు,రహదారుల ఇంజనీరింగ్ లోపాలు తదితర అంశాలపై జిల్లా రోడ్డు సేఫ్టీ,హైవే,ఆర్ అండ్‌బి,రోడ్ ట్రాన్స్‌పోర్ట్ శాఖల ముఖ్య అధికారులతో విస్తృత సమీక్ష సమావేశం జరిగినట్లు తెలిపారు.ఆ సమావేశంలో రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు కలిసి తీసుకోవలసిన చర్యలను గురించి చర్చించామని వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డీఎస్పీ జి.రామాంజనేయులు, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్లు జి.నారాయణ, ఎం.రాంబాబు, సంతమాగులూరు సీఐ కె.వెంకటరావు,ఎస్సై ఎం.పట్టాభిరామయ్య, నామ్ హైవే అధికారులు పాల్గొన్నారు.

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య సాయంతో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మొత్తం 87 మంది లబ్ధిదారులకు వైద్య ఖర్చుల సహాయార్థం రూ.73,72,186 లక్షలు శనివారం పంపిణీ చేశారు.ఇప్పటి వరకు చీరాల నియోజక వర్గంలో మొత్తం 677 మందికి రూ.6.58 కోట్ల సీఎం సహాయనిధి మంజూరైందని అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం ఆస్పత్రుల్లోనే కార్పొరేట్ స్థాయి వైద్యం అందించే దిశగా కృషి చేస్తోందన్నారు.మెరుగైన చికిత్స కోసం ప్రైవేట్ ఆస్పత్రుల్లో వైద్యం పొందిన బాధితులు చెల్లించిన వైద్య ఖర్చుల రసీదులతో సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకుంటే, ప్రభుత్వం విచారణ అనంతరం సహాయం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ మించాలా సాంబశివరావు,మున్సిపల్ చైర్మన్ మించాలా సాంబశివరావు, టీడీపీ సీనియర్ నాయకులు చంద్రమౌళి,చీరాల మండల అధ్యక్షులు గంజి పురుషోత్తం,పట్టణ అధ్యక్షులు సురేష్,పిక్కి నారాయణ,వల్లెపు వేణు, గూడూరు శివరాం ప్రసాద్,కీర్తి పూర్ణ,వెల్డింగ్ బాబు,గుర్రం వెంకటేశులు,నక్కల శీను,బుర్ల వెంకట్రావు,పులి వెంకటనారాయణ,ఆశాది వీరలంకా రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యాదాత ఓబుల్ రెడ్డి

విశాలాంధ్ర - జె.పంగులూరు : బోరెడ్డి ఓబుల్ రెడ్డి విద్యాదాత అని ఆ గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులు అంటున్నారు.మండలంలోని రేణింగవరం గ్రామ టీడీపీ నాయకుడు సివిల్ కాంట్రాక్టర్ అయిన బోరెడ్డి ఓబుల్ రెడ్డి గత కొన్ని సంవత్సరాల నుండి ఆ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం పూట 6 గంటల నుండి 8 గంటల వరకు తన సొంత ఖర్చులతో ప్రైవేట్ ఉపాధ్యాయులను నియమించి వారికి నెలవారీ జీతాలు ఇస్తూ స్టడీక్లాసులు నిర్వహిస్తున్నార,దీంతో విద్యార్థులు బాగా చదువుకుంటున్నారని సాయంత్రం పూట ఇళ్ళవద్ద చదవకుండా సమయం వృధా చేసుకున్న విద్యార్థులు ఇప్పుడు స్టడీ తరగతులకు హాజరవ్వుతూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. తనవంతు సహాయసహకారాలు అందిస్తుంటారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సందిరెడ్డి శ్రీహరి,ఉపాధ్యాయులు తెలిపారు.

పలు కుటుంబాలను మంత్రి గొట్టిపాటి పరామర్శ

విశాలాంధ్ర - బల్లికురవ : మండలంలోని అంబడిపూడి గ్రామంలో టిడిపి కార్యకర్త జొన్నలగడ్డ బాలచంద్రుడు సతీమణి సౌజన్య ఇటీవల వైరల్ ఫీవర్‌తో పరమపదించగా రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అంబడిపూడిలో వారి గృహానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగడ సానుభూతి తెలియజేశారు.అనంతరం కొప్పెరపాలెం గ్రామంలో టీడీపీ సీనియర్ నాయకులు గొర్రెపాటి ఆదం ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఇంటికి వెళ్లి ఆదాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.వేమవరం గ్రామంలో ముద్దుల సాంబమ్మ వయసు రిత్యా అనారోగ్యంతో మరణించగా వారి నివాసానికి వెళ్లి వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయనతో పాటు బల్లికురవ మండలం టిడిపి కన్వీనర్ దూళిపాళ్ళ హనుమంతరావు, బల్లికురవ సొసైటీ అధ్యక్షులు గొట్టిపాటి లక్ష్మయ్య,టిడిపి మండల క్లస్టర్ ఇంచార్జ్ మల్లీనీడి గోవిందరావు,మండలపు సుధాకర్,దద్దాల అంజయ్య,కోట శీను,గొట్టిపాటి మారుతి,బల్లికురవ మండల తెలుగు యువత గంగవరపు కాశీరావు,మండల టిడిపి నాయకులు,కార్యకర్తలు ఉన్నారు.

అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకోవాలి



విశాలాంధ్ర - బాపట్ల : అంబేద్కర్‌ని స్ఫూర్తిగా తీసుకుని ఉద్యోగులు నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమం కలెక్టరేట్ ఆవరణలోని ఈటిసి వద్ద శనివారం జరిగింది.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ పుష్పమాలలతో ఘనంగా నివాళులర్పించారు.ప్రజాస్వామ్య దేశంగా ఎదుగుతున్న భారతదేశానికి రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి అంబేద్కర్ అని ప్రశంసించారు.పేద కుటుంబం నుంచి వచ్చిన అంబేద్కర్ ఉన్నత స్థాయికి ఎదగటమే గాకుండా భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించగల గొప్ప మేధావిగా ఎదిగారని వివరించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.గంగాధర్ గౌడ్,జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని జె.రాజదిబోరా,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్.విజయమ్మ,కలెక్టరేట్ ఏవో మల్లికార్జునరావు,కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ విభాగం పర్యవేక్షకులు షేక్ షఫీ,అధికారులు,కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొల్లూరులో....

విశాలాంధ్ర-కొల్లూరు : రాజ్యాంగ అవిష్కరణకర్త డాక్టర్ బీఆర్. అంబేద్కర్ వర్ధంతిని పునస్కరించుకొని ఆయనకు వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. శనివారం కొల్లూరు సంజీవయ్యనగర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేచి నివాళులు అర్పించిన అనంతరం ఆయన సేవలను కొనియాడారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ, యువత అంబేద్కర్ ఆశయాలను పాటిస్తూ సమాజంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు బుల్లా నవరత్నం, వైఎస్సార్ సీపీ నాయకులు బిట్రగుంట సత్యనారాయణ, కూచిపూడి మోషే, అమృతలూరు రమేష్, గరిక రమేష్, గుంటూరు పవన్ తదితరులు పాల్గొన్నారు.

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికీ అంబేద్కర్ కృషి

విశాలాంధ్ర - సంతమాగులూరు : బాపట్ల జిల్లా మాల మహానాడు ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత,భారతరత్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు.ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సీహెచ్ కాంతారావు మాట్లాడుతూ ఆ మహనీయుడు భారత రాజ్యాంగం ద్వారా పేదలకు అందజేసిన సంక్షేమ ఫలాల గురించి స్మరించుకున్నారు. మల్లేశ్వరరావు,రామయ్య, కోటి ,నాగేశ్వరరావు, జ్ఞానయ్య, చంద్రబాబు,చిన్నబ్బాయి పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ వద్ద...

విశాలాంధ్ర -బాపట్ల టౌన్ : డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు అసోసియేషన్ సభ్యులతో కలసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ గౌరవ సలహాదారులు

సుంకర శేషగిరి రావు, బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణారావు,జనరల్ సెక్రెటరీ షేక్ మొయినుద్దీన్,జిల్లా అసోసియేషన్ ట్రెజరర్ షేక్ నిజాముద్దీన్,సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గారావు, రుక్మదరరావు,కొలసాని వేణుగోపాల్,కోకి ధర్మా రెడ్డి మాజీ సైనికులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో...

బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలో పేద,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి,భారతరత్న డాక్టర్ బి.అర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి మునిసిపల్ కమీషనర్ జి.రఘునాథ రెడ్డి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ యస్‌యస్‌అర్ కృష్ణారెడ్డి ,ఇంచార్జి మేనేజర్ అబ్దుల్ జబ్బార్,అసిస్టెంట్ ఇంజనీర్ సి. హెచ్.శ్రీనివాసరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ చేవూరి కరుణా,పురపాలక సిబ్బంది ఉన్నారు.

దళిత ప్రజా సంఘాలు ఆధ్వర్యంలో ...

అంబేద్కర్ సేవా సమాజం అధ్యక్షులు దగ్గుమల్లి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి కార్యక్రమానికి వివిధ పార్టీల నాయకులు,దళిత సంఘాలు,ప్రజా సంఘాలు,నాయకులు హాజరై అంబేద్కర్ సర్కిల్ వద్ద ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా సలగల రాజశేఖర్‌బాబు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు యువత పునారంకితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాగిత కోటేశ్వరరావు,పల్నాటి శ్రీరాములు,విసికే పార్టీ జిల్లా అధ్యక్షులు రేగులగడ్డ చంద్రశేఖర్,సలగల చంటి బాబు,వినయ్ రాజు,అడే

బుజ్జి,తెలుగు దేశం పార్టీ నాయకులు మందపాటి ఆంధ్రయ,కే.శ్యామ్,మార్పు ఆనంద్,పల్లం సరోజిని జీవన్,కూచిపూడి ఝాన్సీ,గోలపల శ్రీనివాసరావు, వడ్లమూడి వెంకటేశ్వరరావు,వసుమర్తి యోనా తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో ఆధ్వర్యంలో...

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని జిల్లా కలెక్టరేట్ ఈటిసి వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి బాపట్ల ఆర్డీవో గ్లోరియా పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ తహసీల్దార్ సలీమా,ఆర్డీవో కార్యాలయం సిబ్బంది విగ్రహం వద్ద పుష్పాంజలి ఘటించారు.

ఎంపీడీఓ కార్యాలయంలో...

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని శనివారం బాపట్ల మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో బి.బాబురావు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. డిప్యూటీ ఎంపిడివోలు జి.రామకృష్ణ,పల్నాటి శ్రీరాములు,పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రైల్వేస్టేషన్ వద్ద....

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని మాజీ ఎమెల్యే కోనా రఘుపతి,పార్టీ నాయకులుతో కలసి రైల్వే స్టేషన్ వద్ద గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు సుధీర్ బాబు,రాఘవ రెడ్డి,జోగి రాజా,అనిల్ కుమార్,హరిబాబు,చెల్లా రామయ్య, అంకమ్మరావు,యేహెూషువ,నారాయణ రెడ్డి, పార్టీ నాయకులు,కార్యకర్తలు,దళిత సంఘాలు,ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయను స్మరించుకున్నారు.

నిజాంపట్నంలో...

విశాలాంధ్ర - నిజాంపట్నం : బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతి కోసం డాక్టర్.బిఆర్.అంబేద్కర్ చేసిన కృషి అపారమైనదని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ వెలోర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ బొమ్మిడి రామకృష్ణ అన్నారు.డాక్టర్.బిఆర్.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నిజాంపట్నంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.బొమ్మిడి రామక ృష్ణ మాట్లాడుతూ సామాజిక సమానత్వం, విద్య,న్యాయం వంటి విలువలను ప్రతిష్టాత్మకంగా నిలిపిన భారతరత్న,రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టీడీపీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు ఇమ్రాన్ ఖాన్,టీడీపీ నాయకులు కన్నా నరసింహారావు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ అభివృద్ధికి ఎమ్మెల్యే ఏలూరి శ్రీకారం

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు నియోజకవర్గంలోని ఆల యాల అభివృద్ధి, పునరుద్ధరణ, శోభా యమానంగా తీర్చిదిద్దడంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ప్రత్యేక దృష్టి సారించారు. మండలంలో అనంతవరం, గ్రామంలోవేణుగోపాల స్వామి ఆలయ ఫోటో నిర్మాణానికి రూ.1.05 కోట్లు,సూరవరపు పల్లె గ్రామంలో చెన్నకేశవ స్వామి దేవాలయం పునర్మానానికి రూ.1.05 కోట్లు నిధులు కేటాయింపుకు సహకరించిన ఎమ్మెల్యే ఏలూరికి గ్రామ స్తులు అభినందనలు తెలిపి సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవాలయాలు గ్రామాల ఆధ్యాత్మిక కేంద్రాలు, ప్రజల ధార్మిక విశ్వాసాలకు ప్రతీకలు అన్న భావనతో ఆయన ప్రణాళికాబద్ధంగా దేవాలయాల అభివృద్ధినీ ముందుకు తీసుకెళు న్నారన్నారు.సిజిఎఫ్ నిధులతో ఆలయాల పునర్నిర్మాణం చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గుదే తారక రామారావు,కొరటాల వంశీకృష్ణ,కోయ సతీష్,కోయ శరత్‌బాబు,నిమ్మల సాంబశివరావు, పోపూరి హనుమంతరావు,పోపూరి సాంబశివరావు,నర్రా చంద్రశేఖరరావు, మహిళా భక్తులు పాల్గొని ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు.

రహదారుల అభివృద్ధి

పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు కృషితో గ్రామీణ ఆర్.అండ్.బి రహదారులు అభివృద్ధి శ్రీకారం చుట్టారు. రహదారులను బలోపేతం చేసి ప్రజలు,రైతులకు సౌకర్యంగా ఉండేలా రెండు కీలక పనులకు అనుమతి లభించింది.రోడ్లు భవనాల శాఖ ఆధ్వర్యంలో మొత్తం రెండు రోడ్ల నిర్మాణానికి రూ.3.10 కోట్ల వ్యయంతో రహదారుల నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.గత ప్రభుత్వంలో రోడ్లు అస్తవ్యస్తంగా, అధ్వానంగా,కనీసం మరమ్మతులు నోచుకోకపోవడంతో ఎమ్మెల్యే ఏలూరి యనమదల గ్రామ పరిధిలో రూ. 0.90 లక్షలతో సిసి రోడ్డు డ్రైన్ నిర్మాణం చేపట్ట నున్నా రు.గ్రామ టిడిపి అధ్యక్షులు సింగ్ చంద్రశేఖరరావు,గ్రామ ప్రజలు, అభివృద్ధికి సహకరించిన ఎమ్మెల్యే ఏలూరి కు కృతజ్ఞతలు తెలిపారు.

త్వరలో మహిళా కమిషన్ ఆన్‌లైన్ పోర్టల్

- టోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటుకు సన్నద్ధం
- 'పోష్' చట్టంపై ఐసీసీ కమిటీలకు అవగాహన సెమినార్లు
- బాపట్ల పర్యటనలో రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడి



విశాలాంధ్ర - బాపట్ల : మహిళల కోసం 4 అంకెలతో ప్రత్యేక హెల్ప్‌లైన్ నెంబర్‌తో పాటు ప్రత్యేక ఆన్లైన్ పోర్టల్ ద్వారా బాధితుల నుంచి ఫిర్యాదుల స్వీకరణను త్వరలోనే అందుబాటులోకి తెస్తామని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ వెల్లడించారు.బాపట్ల జిల్లా కేంద్రంలోని బాలసదనం,శిశుగృహ, గురుకుల పాఠశాల,సఖి ఒన్ స్టాప్ సెంటర్‌లను ఆమె శనివారం సందర్శించారు .తొలుతగా బాపట్ల సందర్శనకు వచ్చిన చైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజను జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పలు అంశాలపై చర్చించారు. ఈక్రమంలో పోష్(ప్రివెన్షన్ ఆఫ్ సెక్సువల్ హారాస్మెంట్) చట్టంపై ఐసీసీ (అంతర్గత ఫిర్యాదుల కమిటీలు)కు అవగాహన చేయాలని డాక్టర్ రాయపాటి శైలజ కలెక్టర్ దృష్టికి తెచ్చారు.పని ప్రదేశాల్లో మహిళలెదు ర్కొనే వేధింపులపై ఐసీసీ కమిటీలకు సరైన అవగాహన ఉండటంలేదన్నారు. త్వరలోనే పోష్ చట్టంపై అవగాహన సెమినార్లు నిర్వహించాలని ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లకు మహిళా కమిషన్ తరపున లేఖలు పంపుతామని చెప్పారు. మహిళలకు సంబంధించిన ఫిర్యాదులు, పరిష్కారాలపై కేంద్రం రూపొందించిన (GOT KARMAYOGI) యాప్‌ను వినియోగిస్తున్నట్లు కలెక్టర్ వాసుదేవ వినోద్ మహిళా కమిషన్ చైర్ పర్సన్ దృష్టికి తెచ్చారు. అనంతరం డాక్టర్ అంబేద్కర్ గురుకుల బాలికల పాఠశాలను సందర్శించారు. అక్కడ విద్యార్థినులతో కలిసి డైనింగ్ హాలులో భోజనం చేశారు. శైలజ మీడియాతో మాట్లాడుతూ ఉద్యోగం చేసే ప్రదేశంలో మహిళా ఉద్యోగులు లైంగిక వేధింపులకు గురవుతున్నట్లు కమిషన్‌కు ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లా కలెక్టర్ డాక్టర్ వాసుదేవ వినోద్ కుమార్ దృష్టికి తీసుకెళ్ళామని తెలిపారు. ఆమె వెంట ఆర్డీవో గ్లోరియా,తహసీల్దారు సలీమా, ఐసీడీఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ రాధామాధవి,సోషల్ వెల్ఫేర్‌డీడీ రాజడెబరో తదితరులు ఉన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై పోలీసుల నిఘా

విశాలాంధ్ర - వేమూరు : సమాజంలో జరిగే అసాంఘిక శక్తుల కార్యకలాపాలపై పోలీసుల నిరంతరం పర్యవేక్షణ ఉంటుందని వేమూరు ఎస్సై జి.శ్రీనివాసరావు అన్నారు.జిల్లా ఎస్పీ ఉమామ హేశ్వరరావు ఆదేశాల మేరకు శనివారం శక్తి యాప్ టీం బృందం డ్రోన్ విజువల్స్ పరిశీలించారు.ఎస్సై శ్రీనివాసరావు మాట్లాడుతూ అసాంఘిక కార్యకలా పాలపై ఉక్కు పాదం మోపే విధంగా పోలీసులు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అన్ని ప్రాంతాలను డ్రోన్ ద్వారా పరిశీలన చేయడం జరుగుతుందని,తప్పు చేసిన వారు తప్పించుకోలేని విధంగా పోలీసు నిఘా నేత్రం ఉంచడం జరుగుతుందన్నారు.శక్తి యాప్ టీం ద్వారా నిరంతర పర్యవేక్షణ చేస్తున్నామని ఎస్సై శ్రీనివాసరావు తెలియజేశారు.శక్తి యాప్ బృందాన్ని ఆయన అభినందించారు.

ఒయాసిస్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు విజయవంతం

విశాలాంధ్ర - చీరాల టౌన్ : చీరాలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో ఒయాసిస్ ఆటోమేషన్ టెక్నాలజీస్ సంస్థ శనివారం ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది.కార్యక్రమాన్ని కళాశాల కార్యదర్శి వనమా రామక ృష్ణారావు,కరస్పాండెంట్ శ్రీమంతుల లక్ష్మణరావు ప్రకటించారు.కంపెనీ ప్రతినిధులు మొదటగా సంస్థ స్థాపన పనిచేస్తున్న ఉద్యోగుల వివరాలు,ఎంపికయ్యే విద్యార్థులు కలిగి ఉండాల్సిన నైపుణ్యాలు, బాధ్యతలు,కంపెనీ అందించే సౌకర్యాల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ ప్రాంగణ ఎంపికల్లో బిటెక్ ఇసిఇ విభాగం నుంచి 120 మంది,ఈఇఈ విభాగం నుంచి 40 మంది విద్యార్థులు పాల్గొన్నారు.తొలి దశ వ్రాత పరీక్షలో ఇసిఇ నుంచి 90 మంది, ఈఇఈ నుంచి 28 మంది విద్యార్థులు ఇంటర్వ్యూకు అర్హత సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.జగదీష్ బాబు తెలిపారు.ఎంపికైన విద్యార్థులకు వార్షికంగా రూ.3 లక్షల జీతం,ఇతర అలవెన్సులు అందజేయనున్నట్లు ఎంపికల అధికారి ఎన్.పూర్ణచంద్రరావు ప్రకటించారు.

బల్లికురవ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ తనిఖీ

విశాలాంధ్ర - బల్లికురవ : బల్లికురవ పోలీస్ స్టేషన్‌ను బాపట్ల జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ శనివారం తనిఖీ చేశారు.జిల్లా ఎస్పీ ఉమామహేశ్వర్ మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రై తాగి వాహనాలు నడుపుతున్న వారిని కేసులు నమోదు చేసి జైలు శిక్ష పడేటట్టు చేస్తున్నామని అలాగే ఇప్పటికీ 4000 కేసులు నమోదు చేశామన్నారు.అలాగే మండల పరిధిలో రౌడీ షీట్‌ల కదలికపై నిఘా ఉంచుతున్నామన్నారు.జిల్లాలలో 10 13 మంది రౌడీ షీటర్లు ఉన్నారని తెలిపారు.రహదారుల ప్రమాదాలపై నివారణకు పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపడం ప్రమాదకరమని జిల్లా ఎస్పీ ప్రజలను హెచ్చరించారు.బల్లికురవ నుంచి మల్లయ్యపాలెం వేమవరం నామ్ రోడ్డు మార్కెట్ పల్లి మెదరమెట్ల మధ్యలో కొప్పెరపాడు గ్రామం వద్ద వాహనాల వేగ నియంత్రణ కోసం పోలీసులు చేసిన భద్రతా చర్యలను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల డిఎస్పి రామాంజనేయులు ఎస్బిఐ ఇన్స్పెక్టర్ జి.నారాయణ,ఎం.రాంబాబు,సంతమాగులూరు సీఐ కె.వెంకటరావు ఎస్సై వై. నాగరాజు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.50 వేలు విరాళం

విశాలాంధ్ర - పర్చూరు : మండలంలోని నాగులపాలెం గ్రామానికి చెందిన మాజీ జడ్పీటీసీ కొల్లా సుభాష్ పర్చూరులోనే జిల్లా పరిషత్ హైస్కూల్ అభివృద్ధికి రూ.50 వేలను విరాళంగా అందించారు. పర్చూరు జడ్పీటీసీగా పనిచేస్తూ స్వర్గస్తులైన తన ధర్మపత్ని కొల్లా గంగాభవాని జ్ఞాపకార్థం పాఠశాల ఉన్నతికి ఆర్థిక సహకారం అందించమని,పాఠశాలలో పనిచేస్తున్న తెలుగు ఉపాధ్యాయులు పోలిశెట్టి హనుమంతరావు పాఠశాల అభివృద్ధికి సహకరించాలని ఉపాధ్యాయులతో కలిసి వచ్చి అడగటంతో సహకారం అందించామని,భవిష్యత్తులో సహాయ సహకారాలు అందిస్తామని సుభాష్ తెలిపారు.పాఠశాలకు అవసరమైన 8 అరల బీరువా,15 కుర్చీలు,ఆరు బల్లలు విరాళం నగదుతో కొనుగోలు చేశామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదుగుల నాగిరెడ్డి తెలిపారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు సుభాష్‌ను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మోదుగుల నాగిరెడ్డి,మోడల్ స్కూల్ హెచ్ఎం నాగమణి,పోలిశెట్టి హనుమంతరావు,బొప్పూడి ప్రసాద్ బాబు,సుబ్బారావు,కిషోర్,జయభారత్ రెడ్డి,శివశాస్త్రి,సృజన పాల్గొన్నారు.

పేదల వైద్యానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట

విశాలాంధ్ర - అద్దంకి : పేదల వైద్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు.శనివారం చిలకలూరిపేటలోని క్యాంపు కార్యాలయంలో అద్దంకి నియోజకవర్గంలోని 43 మంది లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత సీఎంఆర్ఎఫ్ కింద కోట్లాది రూపాయలతో పేదల జీవితాలకు అండగా నిలిచిందన్నారు. గత వైసిపి ప్రభుత్వం అన్ని వ్యవస్థలతో పాటు వైద్య వ్యవస్థను బస్టు పట్టించిందన్నారు.

గంజాయి కేసులో నిందితులు అరెస్ట్

విశాలాంధ్ర - బాపట్ల : వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి విక్రయంపై వచ్చిన విశ్వసనీయ సమాచారాన్ని ఆధారంగా చేసుకుని, ఎస్సై భాగ్యరాజు ఆధ్వర్యంలో వెదులపల్లి విఆర్ఓ,స్టువర్టుపురం విఆర్వోలను వెంట తీసుకొని వృక్షనగర్ ప్రాంతంలో దాడి నిర్వహించారు.దాడి సమయంలో మేద్రగుత్తి ప్రతాప్ అనే వ్యక్తి గంజాయి విక్రయిస్తుండగా గుర్తించారు.అదే సమయంలో సాయి హర్షద రెడ్డి అనే వ్యక్తి ప్రతాప్ నుండి గంజాయి కొనుగోలు చేసినట్టు నిర్ధారణ జరిగింది.దీంతో ఇద్దరినీ వెంటనే అదుపులోకి తీసుకుని విచారించి వి.ఆర్.ఓల సమక్షంలో గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.అనంతరం కేసును దర్యాప్తు చేసి, కోర్టులో హాజరుపరిచారు.కోర్టు వారు ఈ నెల 19 వరకు రిమాండ్‌కు పంపించారు.ఈ ఎస్సై భాగ్యరాజు మాట్లాడుతూ వెదుళ్ళపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో గంజాయి,మత్తు బిళ్ళ,నాటు సారాయి వంటి నిషేధిత పదార్థాలను అమ్మేవారిపై,కొనుగోలు చేసేవారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.అవసరమైతే పీడీ యాక్ట్ అమలు చేస్తాం,అలాగే ఇలాంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై సమాచారం ఉన్నవారు వెదుళ్ళపల్లి పోలీసులకు తెలియజేయాలని,సమాచారదాత వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

విద్యార్థి కుటుంబానికి ఆక్స్‌ఫర్డ్ స్కూల్ సాయం

విశాలాంధ్ర - నిజాంపట్నం : భట్టిప్రోలు డ్రైనేజీ కాలువలో ఇటీవల జరిగిన దుర్ఘటనలో ప్రాణాలు కోల్పోయిన కొత్తపాలెం పంచాయతీ నక్షత్రనగర్ ఎంపీయూపీ పాఠశాల 6వ తరగతి విద్యార్థి వల్లభనేని చైతన్య కుటుంబానికి చేయూతగా నిలిచేందుకు నిజాంపట్నం ఆక్స్ఫర్డ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ముందుకొచ్చి తమ సామాజిక బాధ్యతను చాటుకుంది.స్కూల్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు కలిసి స్వచ్ఛందంగా సేకరించిన రూ.25,000 విరాళాన్ని శనివారం ఎంఈఓ-2 జి.శేషు గోపాలంకు అందజేశారు. చైతన్య కుటుంబానికి అండగా నిలిచేందుకు ముందడుగు వేసిన ఆక్స్ఫర్డ్ పబ్లిక్ స్కూల్ ఉపాధ్యాయులు,విద్యార్థుల సేవాభావాన్ని ఎంఈఓలు ఆర్.శోభాచంద్,జి.శేషు గోపాలం,ఎస్టీయూ నాయకులు ఎన్.వి.సుబ్బారావు ప్రత్యేకంగా అభినందించారు.

పేదలకు దుప్పట్లు పంపిణీ

విశాలాంధ్ర - చీరాల : భారత రాజ్యాంగ నిర్మాత,మహానుభావుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా చీరాల అంబేద్కర్ భవన్ వద్ద దళిత బహుజన పార్టీ ఆధ్వర్యంలో పేదలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. షరీఫ్,బుజ్జి,అబ్దుల్ సమద్, కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పోషకాల లభ్యత పట్ల అవగాహన ఉండాలి

విశాలాంధ్ర - అద్దంకి : భూమి ఆరోగ్యం పోషకాల లభ్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆత్మ బిటీయం పాలడుగు శేషారావు విద్యార్థులకు సూచించారు.శనివారం మండలంలోని తిమ్మాయపాలెం జడ్పీ హైస్కూల్ లో భూసార పరీక్షలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మట్టి నమూనాల సేకరణ విధానం సేకరించేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు భూసార పరీక్ష వలన కలుగు ప్రయోజనాల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రాంతీయ భూసార పరీక్ష కేంద్రం బాపట్ల ఏవో అంజిరెడ్డి,అద్దంకి మండల వ్యవసాయ అధికారి వెంకటకృష్ణ, పాఠశాల హెచ్ఎం గంగాధర్ పాల్గొన్నారు.

ఇరుముడి మహోత్సవంలో చింతలపూడి

విశాలాంధ్ర - సంతమాగులూరు : అద్దంకి వైసీపీ సమన్వయకర్త డాక్టర్ చింతలపూడి అశోక్‌కుమార్ శనివారం మిన్నెకల్లులో పర్యటించారు. అయ్యప్ప స్వామి దీక్షాపరుల ఇరుముడి మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు.అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపి,తీర్థప్రసాదాలు స్వీకరించారు. వైసీపీ బాపట్ల జిల్లా రైతు విభాగం కార్యనిర్వాహక సభ్యులు కేసరి చెన్నారెడ్డి,యువ నాయకుడు గద్దం నర్సిరెడ్డి,ఎస్సీ సెల్ కార్యదర్శి పి.వెంకయ్య,కార్యకర్తలు పాల్గొన్నారు.

వాడవాడలా బీఆర్ అంబేద్కర్ వర్ధంతి

విశాలాంధ్ర - చీరాల : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా చీరాలలో కూటమి కార్యకర్తలు,నాయకులు ఘనంగా నివాళులర్పించారు.స్థానిక ముక్కోణం పార్క్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం అంబేద్కర్ చేసిన అనన్య సేవలు శాశ్వతంగా చిరస్థాయిగా నిలిచిపోతా యని,ఆయన చేత రాసబడిన భారత రాజ్యాంగం ప్రతి భారతీయుడికి సమాన హక్కులను కల్పించే మహత్తర గ్రంథమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ కౌతరపు జనార్దన్,చీరాల మున్సిపల్ చైర్మన్ మీంచాల సాంబశివరావు,టీడీపీ సీనియర్ నాయకులు గుద్దండి చంద్రమౌళి,చీరాల టీడీపీ పట్టణ అధ్యక్షులు దోగుపర్తి వెంకట సురేష్, కౌన్సిలర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

మునిసిపల్ కార్యాలయంలో...

విశాలాంధ్ర - చీరాల : చీరాల మున్సిపల్ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు,మున్సిపల్ అధికారులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ కౌన్సిలర్లు,కో-ఆప్షన్ సభ్యులు,మున్సిపల్ ఇంజనీరింగ్,రెవెన్యూ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో...

విశాలాంధ్ర - చిన్నగంజాం : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ 69వ వర్ధంతి సందర్భంగా చిన్నగంజాం తహసీల్దార్ కార్యాలయంలో శనివారం అంబేద్కర్ చిత్రపటానికి తహసీల్దార్ జీవిగుంట ప్రభాకరరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో డీటీ సుజాత ఆర్ఐ దానియేలు సీనియర్ అసిస్టెంట్ జ్యోతి విఆర్ఓలు విలేజ్ సెక్రటరీలు రెవిన్యూ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రేపల్లెలో..

విశాలాంధ్ర - రేపల్లె : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఈ దేశానికి దిక్సూచిగా నిలిచి పాలన అధికారాలు,రాజకీయ విధివిధానాలు రూపొందించిన మహనీయుని త్యాగఫలం మరువరానిదని తెలుగుదేశం పార్టీ సీని యర్ నేత అనగాని శివప్రసాద్ అన్నారు. శనివారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. తెలుగుదేశం నాయకులు జీవి నాగేశ్వరావు,పంతాని మురళీధర్ రావు,కొలసాని రాము,తాత ఏడుకొండలు, ఆలూరు బిక్షాలు,ఆలూరు దానియల్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక బొమ్మల సెంటర్‌లో...

విశాలాంధ్ర- పర్చూరు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలు టీడీపీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి.స్థానిక బొమ్మల సెంటర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అంబేద్కర్ సేవలను కొనియాడారు. అలాగే తహసిల్దార్ కార్యాలయం,మండలంలోని గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షుడు ఆకుల శ్రీనివాసరావు,కూటమి నాయకు లు ఆకుల వెంకటేశ్వరరావు,వడ్డిముక్కల అబ్రహం,అడుసుమల్లి ఉపసర్పంచ్ ,మాజీ ఎంపీటీసీ అడ్డగడ వెంకటేశ్వర్లు,గడ్డిపాటి శ్రీనివాసరావు,పఠాన్ సమీర్,మహమ్మద్ భాష తదితరులు ఉన్నారు.

పోలీసుస్టేషన్ ప్రాంగణంలో

విశాలాంధ్ర - చెరుకుపల్లి : సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధికి కృషిచేసిన మహా మనిషి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఎస్సై టి.అనిల్ కుమార్ అన్నారు.అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించు కొని ఆయన పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి సిబ్బందితో ఘనంగా నివాళులర్పించారు.ఆయన చూపిన శాంతి సమానత్వం సౌభాతృత్వం నేటి నాయకులకు ఆదర్శమన్నారు.రేపల్లె నియోజకవర్గం వైసీపీ ఇంచార్జ్ డాక్టర్ గణేష్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. .ఈ కార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు దిండి వెంకటరామిరెడ్డి,జాలాది బుజ్జి,ప్రసంగి తదితరులు పాల్గొన్నారు.

బంగ్లా రోడ్డు కూడలిలో....

విశాలాంధ్ర - అద్దంకి : భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఎస్సీ, ఎస్టీ,బీసీ మైనారిటీస్ ఐక్యవేదిక,దళిత సంఘాలు,తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం స్థానిక రహదారుల బంగ్లా రోడ్డు కూడలిలో అంబే ద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అంబేద్కర్ గొప్ప మానవ వాదని ఐక్య వేదిక ప్రధాన కార్యదర్శి జ్యోతి రమేష్ పేర్కొన్నారు.

ఇంకొల్లులో...

విశాలాంధ్ర - ఇంకొల్లు : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకొని ఇంకొల్లు మండల ఎమ్మార్వో ఏవీఎస్ శ్రీనివాస్ అంబేద్కర్ చిత్రపటానికి అంజలి ఘటించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రా జ్యాంగాన్ని రచించి దేశానికి అందించిన ఘనత ఆయనదే అన్నారు. ఆర్ఎస్ డిటి భాగ్యరాజ్,ఆరే రాజేష్,వీఆర్వోలు,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వేమూరులో...

విశాలాంధ్ర - వేమూరు : రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కేంద్రం వేమూరులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన నివాళులర్పించారు. అంబేద్కర్ యువజన సంఘాల సభ్యులు సంఘ పెద్దలు పాల్గొన్నారు.

కొవ్వొత్తుల ర్యాలీ

విశాలాంధ్ర - రేపల్లె : డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకొని పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడ మైదానము నుండి అంబేద్కర్ వాదులు అంబేద్కర్ యువత,యువజన సంఘ నాయకులు,కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహిస్తూ స్థానిక అంబేద్కర్ కాంస్య విగ్రహానికి చేరుకొని ఆ మహనీయుని విగ్రహం ముందు వేదమంత్రాల సాక్షిగా సాంబ్రాణి ధూపంతో అత్యంత వైభవంగా పూజా కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఐఆర్ఈఎఫ్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఇమ్మానియేల్ రబ్బా,ఎస్పీ అశోక్ బాబు,దారం సాంబశివరావు,దర్శి భాస్కర్ రావు, గాలి సురేష్,దోవ రమేష్ రాంజీ,చెరుకూరి లక్ష్మణరావు,వాగోలు రమేష్,సముద్రాల ప్రభు కిరణ్,కర్ర భాస్కర్,అంబటి జాకోబ్,కంచర్ల వెంకట్రావు, మోక్షానందం,కరిముల్లా బేగ్,ఆవుల సాంబశివరావు,దున్న రాబర్ట్,జూలకంటి బుజ్జిబాబు, భాస్కర్,కిషోర్,నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

విత్తన, విద్యుత్ బిల్లును ఉపసంహరించుకోవాలి

8, 9,10తేదీల్లో నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు: దేశీయ రైతాంగానికి హాని కలిగించే 2025 ముసాయిదా విత్తన బిల్లును, విద్యుత్ బిల్లును వెంటనే ఉపసంహరించుకోవాలని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 8, 9, 10 వ తేదీలలో ముసాయిదా రెండు బిల్లులను గ్రామీణ రైతాంగం తగుల పెట్టి తమ నిరసనలు తెలపాలని పిలుపునిచ్చారు. ఒంగోలులోని ఎల్బీజీ భవనంలో సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా సమితి ఆధ్వర్యంలో మీడియా సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం 2025 విత్తన బిల్లు, విద్యుత్ బిల్లుల ముసాయిదా ప్రకటించి ఈనెల 11వ తేదీ లోపు అభిప్రాయాలు తెలపాలని కోరిందన్నారు. అమెరికాతో ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్కు సిద్ధమవుతున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం ఈ బిల్లును ప్రకటించడం పట్ల దేశీయ రైతాంగాన్ని మోసం చేసే కుట్ర దాగి ఉన్నట్లు అర్థమవుతుంద న్నారు. కేంద్రం వెంటనే రెండు ముసాయిదా బిల్లులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమా రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రాల పరిధిలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన చేతుల్లోకి తీసుకొని ఫెడరల్ విధానానికి విఘాతం కలిగిస్తుందన్నారు. దీనికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వంత పాడటం సిగ్గుపడాల్సిన విషయం అన్నారు. ఈ ముసాయిదా బిల్లులో నకిలీ విత్తనాలు గురించి గానీ, నకిలీ విత్తనాలు సరఫరా చేసే వారిపై తీసుకునే కఠిన నిబంధనలు గాని లేవన్నారు. అసలు నకిలీ విత్తనం అనే పదమే లేదన్నారు. ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలు 80శాతం పర్మిషన్ లేని విత్తనాలు గతంలో పెనాల్టీ వేసే అవకాశం ఉందన్నారు. ఆచార్య రంగ కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య మాట్లాడుతూ బ్రాండెడ్ కంపెనీ విత్తనాలను వాడాలని నిబంధన ప్రమాద కరమైందన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ సాంప్రదాయ విత్తనాల భద్రపరిచి వాడుకునే సాంప్రదాయ ప్రక్రియ ఉన్నదన్నారు. బ్రాండెడ్ విత్త నాలే వాడాలని నిబంధన వల్ల మొత్తం రైతాంగం అన్ని రకాల పంటలకు బ్రాండెడ్ కంపెనీల విత్త నాలను తీసుకొచ్చి వాడాల్సిన పరిస్థితి తప్పనిసరి అవుతుందన్నారు. ఇది రైతాంగానికి పెను భారంగా మారుతుంది అన్నారు. ఇంత ఖర్చు చేసిన దిగుబడి వస్తుందన్న హామీ లేదన్నారు. దేశీయ రైతాంగ ప్రయోజనాలను దెబ్బతీసే, ఆత్మహత్యలకు దారి తీసే రెండు ముసాయిదా బిల్లులను తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు.

సీఎం రిలీఫ్ ఫండ్ పంపిణీ

విశాలాంధ్ర - వేటపాలెం : కొత్తపేట పార్టీ కార్యాలయంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం శనివారం నిర్వహించా రు.ఇందులో భాగంగా చల్లారెడ్డిపాలెం పంచాయతీకి చెందిన నలుగురు లబ్ధిదారులకు స్థానిక నాయకుడు కీర్తి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో చెక్కులు అందజేశారు. బాధితుల అర్హతలను పరిశీలించి వారికి ప్రభుత్వ సహాయం అందేలా తీసుకున్న చర్యలు ఫలితా లుగా మారడంతో కుటుంబాలు ఆర్థికంగా కొంత ఉపశమనాన్ని పొందాయి.సీఎం రిలీఫ్ ఫండ్ స్పందనపై లబ్ధిదారులు సంతృప్తి వ్యక్తం చేశారు.లబ్ధిదారులు ఎమ్మెల్యే కొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడంలో ఎమ్మెల్యే మార్గదర్శకత్వం శిరోధార్యమని కార్యకర్తలు తెలిపారు. కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏపీ ఎన్జీఓలో ఎన్నికల నగారా

❑ 9న నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం ❑ 22న ఎన్నికలు ❑ ఎన్నికల అధికారి బి. వెంకటేశ్వర్లు

విశాలాంధ్ర-ఒంగోలు: ఏ పి యన్ జి జి ఓ అసోసియేషన్ ప్రకాశం జిల్లా బ్రాంచ్ ఎన్నికల ప్రక్రియను రాష్ట్ర సంఘం ప్రారంభించడమైనది. ఈ ఎన్నికలకు అధికారి గా ఏ పి యన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కామ్రేడ్.బి. వెంకటేశ్వర్లు ని మరియు సహాయ ఎన్నికల అధికారిగా ఏ పి యన్ జి జి ఓ అసోసియేషన్, నెల్లూరు జిల్లా కార్యదర్శి కామ్రేడ్ జి. రామకృష్ణ ని మరియు ఎన్నికల పరిశీలకులు గా రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎస్‌బివి రామ్ ప్రసాద్ ని ఏ పి యన్ జి జి ఓ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఏ విద్యా సాగర్ నియమించడం జరిగినది.ప్రకాశం జిల్లాలో ఇదివరికే అన్ని తాలూకా యూనిట్లలో గెలవ బడిన మొత్తం 267 మంది ఓటర్లు గా గలిగిన జిల్లా బ్రాంచ్ ఎన్నికలకు ఎన్నికల అధికారి కామ్రేడ్ బండారు పల్లి వెంకటేశ్వర్లు ప్రకాశం జిల్లా బ్రాంచ్ కు మొత్తం 17 పోస్టులు ఎన్నుకొనుటకు ఎన్నికల ప్రక్రియను ప్రకటించడమైనది.మొత్తం 17 పోస్టులకు గాను ఈ ఎన్నికలు జరగనున్నాయి. అధ్యక్షులు -1 (పోస్టు) , సహాధ్యక్షులు 1 (పోస్టు) , ఉపాధ్యక్షులు 5 (పోస్టులు) , ఉపాధ్యక్షులు (మహిళ)1 (పోస్టు) - కార్యదర్శి 1, కార్యనిర్వాహక కార్యదర్శి 1(పోస్టు) సంయుక్త కార్యదర్శి 5 (పోస్టులు), సంయుక్త కార్యదర్శి (మహిళ)1 (పోస్టు), కోశాధికారి 1(పోస్టు) ఈ ఎన్నికలు జరగనున్నాయి.నామినేషన్ల దాఖలు ఈనెల 9వ తేదీన ఉదయం 9 గంటల నుండి 12 గంటల వరకు ఎన్జీఓ హోమ్‌లో జరగను న్నాయి.అలాగే 10వ తేదీ ఉదయం 11 గంటల 30 నిమిషాలకు నామినేషన్ల ఉపసంహరణ, అభ్యర్థుల ప్రకటన ఉంటుంది. ఎన్నికలు ఈనెల 20వ తేదీన ఎన్జీఓ హోంలో జరుగుతాయని ఎన్నికల అధికారి బండారుపల్లి వెంకటేశ్వర్లు తెలిపారు.

8న క్విస్‌లో 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్-2025'

విశాలాంధ్ర-ఒంగోలు: కేంద్ర ప్రభుత్వ విద్యా మంత్రిత్వ శాఖ ఇన్నోవేషన్ సెల్, అఖిల భారత సాంకేతిక విద్యామండలి (ఏఐసీటీఈ) జాతీయ స్థాయిలో ఈ నెల 8, 9వ తేదీ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ - 2025 (ఎస్ఐహెచ్-2025) నిర్వహించనున్నారు. 'స్మార్ట్ ఇండియా హ్యాకథాన్' 2025 సాఫ్ట్ వేర్ ఎడిషన్ ఫైనల్ పోటీలకు ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాల ఆతిథ్యం ఇవ్వనుందని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి తెలియజేశారు. కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను సూర్య కల్యాణ్ చక్రవర్తి శనివారం ప్రారంభించారు. క్విస్ తోపాటు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లోని మరో 60 విద్యాలయాలు, ఐఐటీల్లో జరిగే ఈ స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ లో ప్రధాని నరేంద్రమోదీ 8వ తేదీ వర్చువల్‌గా విద్యార్థులతో మాట్లాడతారని చెప్పారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, ఎస్ ఐ హెచ్ 2025 క్విస్ నోడల్ సెంటర్ కన్వీనర్ డాక్టర్ డి. బుజ్జిబాబు, కో - కన్వీనర్ డాక్టర్ భార్గవ్, వివిధ విభాగాల హెచ్ ఓడీలు, డీన్ లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.

8160 మంది పోటీదారులు...

స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2025 కోసం దేశవ్యాప్తంగా 1,42,715 టీమ్ లు తమ ఐడియాలతో ముందుకు వచ్చారు. వారిలో 1360 టీమ్ లను ఫైనల్స్ కు ఎంపిక చేశారు. మొత్తం 60 నోడల్ సెంటర్లలో దాదాపు 8160 మంది పోటీ పడనున్నట్లు ఏఐసీటీఈ ప్రకటించింది. ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్ లక్ష్యంగా వివిధ రాష్ట్రాల విద్యార్థులను వేర్వేరు రాష్ట్రాల్లోని నోడల్ సెంటర్లకు పంపేలా చర్యలు తీసుకున్నారు. ఒక జట్టుగా ప్రాబ్లమ్ స్టేట్ మెంట్లపై పరిష్కారం చూపనున్నారు.